C

Zell
18.0

అపోహ

= నాటకము =

రు: 1-20

రచయిత :

గాలి బాలసుందర రావు

ఉషా గ్రంధావళి

తెలప్రోలు : కృష్ణాజిల్లా

ది 6-3-38 నాడు ఆంధ్ర యువజన సమితి తరఫున, గౌ. శ్రీయుత బెజవాడ గోపాలరెడ్డిగారి ఆధిపత్యమున మద్రాసు మ్యూజియం థియేటరులో ఈ నాటకాన్ని తొలిసారి ప్రదర్శించినప్పుడు —

నిర్మల— శ్రీమతి నిర్మలాదేవి

శారద— శ్రీమతి పద్మావతీదేవి

నర్సు— కుమారి వరూధిని

మహాలక్ష్మమ్మ— జి. రాజారావు

విశ్వాసరావు— కలపటపు రామగోపాలరావు

మనోహరరావు— యం. యస్. ప్రకాశరావు

వేణుగోపాలం— పి. ఆంజనేయశాస్త్రి

కృష్ణారావు— కె. శేషయ్య

నారాయణమూర్తి— బి. యస్. మూర్తి

౧

[విశ్వాసరావు యిల్లు. గది మధ్య ఒక వెదురుబల్ల. దానిమీద ఒక టేబిల్ క్లాత్. దానిమీద ఒక చిన్న పూలసజ్జ. అందులో నలిగిన కాగితంపూలు. బల్లకు రెండు ప్రక్కల రెండు పేముకుర్చీలు. ఇంకో ప్రక్క ఒక వెదురు షెల్ఫులో గజిబిజిగా పెద్దపెద్ద పుస్తకాలు. బల్లమీద ఏష్-ట్రే. విశ్వాసరావు ఒక కుర్చీమీద కూర్చొని వుంటాడు. వయస్సు 25. సన్నగా, పొడుగ్గా, ఎర్రగా వుంటాడు. కాలర్ లేని ట్విల్లుషర్టు. తెల్లధోవతి గూడకట్టు. చేతికి రిస్టువాచి. అతని ఎదురుగా మనోహరరావు కూర్చొని వుంటాడు. వయస్సు 22. చామనచాయ సిల్కులాల్చీ, లూజ్ పేంట్. చేతికడియాగం. ఏదో చదువుతుంటాడు]

మోహనరావు

(చదువుతూనే) సారా, అన్నయ్యా! ఇవ్వాళేనా, మీ రిజల్ట్సు అప్పియర్ అయ్యేది?

విశ్వాసరావు

కావాలి, న్యాయంగా అయితే! ఎప్పుడో వస్తయి. ప్యాస్ కాకపోంగదా!

మనోహరరావు

ప్యాస్ ఏమిటి? "మీ అన్నయ్యకు క్లాసు వస్తుందా?" అని అందరూ అడుగుతూ వుంటేను!

విశ్వాసరావు

అందరూ వస్తుందనుకుంటే అదే వస్తుంది, ఏమిటి పెద్దబ్రహ్మాండం? ఎన్ని క్లాసులొచ్చినా ఫలితం ఏమయినా వుందిగనుక, వస్తుందా రాదా అని ఆదుర్దా? ఇందాక ఆ వేణుగాడు సెనేటు-హౌస్‌కి వెళ్తుంటే నా సంగతి కూడా కనుక్కురారా అని చెప్పేను. ఇంకా రాలేదు.

మనోహరరావు

వాడికేవడు కనపడ్డాడో దార్లో! (గడియారంవంక చూసి) నాలుగయింది. (ఇంట్లోకిచూసి) అమ్మా!

(ఇంట్లోనుంచి)

ఆ! వస్తున్నా!

మనోహరరావు

కాఫీ కాలా?

(ఇంట్లోనుంచి)

అయింది, వస్తున్నా!

(మహాలక్ష్మమ్మ గారు ప్రవేశిస్తుంది. వయస్సు 40. వెంట్రుకలు తీయని వితంతువు. తెల్లరవిక. తెల్లచీర. ఒకచేత్తో కెటిల్, ఇంకోచేత్తో మూడుగ్లాసులు తెచ్చి బల్లమీదపెట్టి)

మహాలక్ష్మమ్మ

వేణుగోపాలం రాలా? పరీక్షసంగతి తెలిసునులేదన్నే వుందే?

విశ్వాసరావు

వస్తాడు. వాడికోసమే యింతవరకూ చూడటం. అదుగో! నూరేళ్లాయుష్షురా! కూర్చో ఏమయింది?

(వేణు ప్రవేశిస్తాడు. పొట్టీపొడుగూ కాని విగ్రహం నలుపులో చేరిన చామనచాయ. వయస్సు 22. టై లేని సూటు. చెమటపట్టిన ముఖం. చెదిరిన క్రాపు.)

వేణుగోపాలం

మీా యిరువురకును విజయలక్ష్మి చేకూరినది.

విశ్వాసరావు

(అంతేనా, అన్నట్లుగా మొగం చిట్లిస్తాడు)

మనోహరరావు

పద్ధతిచూస్తే యీదెబ్బతో పార్టు టూ కంప్లీట్ అయినట్లేవుంది. ఒక్క విజయలక్ష్మేనా, ఆవిడతో ఏమయినా అలంకారాలుకూడా ఉన్నాయ్యా?

వేణుగోపాలం

విజయలక్ష్మి అలంకారాలు లేకుండావస్తుందిటోయ్. కట్నంతోరాని ఆడపిల్లకీ, క్లాసుతోరాని డిగ్రీలకీ విలువ లేదు యీరోజుల్లో! (విశ్వాసరావువంక చూసి) బెంగపడబోకమ్మా! ఫస్టు క్లాస్, యకనమిక్సు డిస్టింగ్షన్, దానికి సంబంధించిన మెడల్సు సకుటుంబ బంధుమిత్ర పరివార సమేతంగా........

మహాలక్ష్మమ్మ

ఎంత వసపోసిందయ్యా, మీఅమ్మ నీకు? మరి చిన్న వాడి మాటో?

వేణుగోపాలం

చెప్తానమ్మా! చెమటచూశారా! ఎల్లా పోస్తోందో? మనాకు గ్రూపులోనూ తెలుగులోను డిస్టింగ్షన్లు వచ్చినయి. రాజధానిలో మూడోవాడుగా వచ్చాను.

మహాలక్ష్మమ్మ

నాయనా నీకడుపు చల్లగా, చల్లనిమాట చెప్పేవు. వాళ్ళు అహస్యరాత్రి కష్టపడ్డందుకు ....

వేణుగోపాలం

ఏం అన్యాయమండీ! ఎవరిసంగతి వారు కనుక్కుంటే వారేగాని, మూడోమాటు పరీక్షకు పోయినాడు, వీడి గతేమయిందోనని, ఆలోచించేవాళ్ళే లేరుగదా? పోనీ లెండి!

మనోహరరావు

ఆసంగతి ఇందాకే చెప్పేనుగాదుటోయ్! పోనీ శాస్త్రోక్తంగా అడుగుతున్నాను. నీసంగతి ఏమయింది?

వేణుగోపాలం

(ఇకిలిస్తూ) ఉహుం! ప్యాసు అయినానురా! ప్రతిపదా

ర్థం తప్పురాశానని జలే భయపడ్డానుగా.

మనోహరరావు

ఊఁ చాల్లే! చాలా అలిసివచ్చేవు. కాస్త కాఫీతాగు పాపం.

(మహాలక్ష్మమ్మగారు మూడుగ్లాసుల్లోనూ కాఫీపోస్తుంది. ముగ్గురు తాగుతూ వుంటారు.)

వేణుగోపాలం

(మహాలక్ష్మమ్మగారి వాక చూస్తూ) ఏమండీ, మీ అబ్బాయిలు నవమాసాలుమోసి బిడ్డల్ని కన్నారు. ఎల్లా అయితేనేం? ఇకముందేమిటి గత్యాంతరం? (మనూవాక చూసి) ఏంరా మనూ! ఏంచెయ్య దలచుకున్నావేం?

మహాలక్ష్మమ్మ

నువ్వేం చెయ్య దలచుకున్నావు?

వేణుగోపాలం

బియ్యే చదవటమో, యం.బి. చదవటమో యింకా తేల్చుకో లేదండీ!

మనోహరరావు

నేను యం.బి చదవ దలుచుకున్నాను.

మహాలక్ష్మమ్మ

ఖాళీఅయిన గ్లాసులన్నీతీస్తూ ఎల్లాగో నాకికబాతుం

వల్ల పెద్దవాడిచదువు పూర్తయింది. తండ్రిలేడే లేడుగదా చూసి సంతోషించటానికి! అంత ముసి కూడ బడితే, ఏదో నందో రాజాభ విష్యతి!

విశ్వాసరావు

ఎన్ని లెక్చర్లన్నా కొట్టు! యీ ముసలివాళ్ళ మూఢ బుద్ధి చస్తే మారదు. (వేణువంకచూస్తూ) పెళ్ళిచేసుకొని-

వేణుగోపాలం

(మహాలక్షమ్మగారివంక చూస్తూ) ఏమోనండి! బావుకుంటున్నుందో లేదో చెప్పలేను గానండి, పరీక్ష తప్పినప్పుడల్లా మా ఆవిడ అనే పదార్థమే వుండి, డబ్బు కొడుతుండకపోతే, యిప్పట్లో ఇన్‌టర్ మీడియేట్‌లో నుంచి బయటపడే వాణ్ణేకాను.

మహాలక్షమ్మ

అవును నాయనా! ఏయీడున కావలసినవి ఆ యీడున కావాలి! ముప్ఫయ్యేళ్ళుదాటి ముసలివాళ్ళు అయిన తరవాతా యేం?

వేణుగోపాలం

అల్లా అంటానికి వీలులేదు లెండి! ప్రెసిడెన్సీ కాలేజికి వచ్చేదాకా పెళ్ళికాకుండా వుండి ఫస్టుమార్కు వచ్చి నప్పుడు లేడీస్టూడెంట్సు అందరూ అదో మాదిరిగా

చూపరన్నా కావాలి. లేక పోతే, ఇలాంటి ముసలి సంబంధాలు తప్ప, మంచివి రావు నాయనా!'

అతులుడు నిశ్చేష్టు డయ్యాడు.

'దుర్గమణి మళ్లీ అన్నది:

'ముసలి వారిని విధిలేక పెళ్ళాడడం వల్లనే ఆడపిల్లల మనస్సులు, పెడ మార్గాలు పడుతున్నాయి. లేదా, విషం తాగడమో, ఉరిపోసు కోవడమో, నచ్చిన వారితో లేచి పోవడమో, జరగడానికిదే కారణం! దీనికి ఎవరినని ఏం ప్రయోజనం నాయనా! నాకూ ఒక ఆడపిల్ల ఉన్నది మరి.'

అతులుడు మాట్లాడ లేదు.

'నాయనా!' అన్నది దుర్గమణి అతులుని చేయి పట్టుకొని. 'దయ, ధర్మము, వివేక వినయాలు, నీలాంటి వారి వద్ద ఉంటాయనే అందరూ అంటారు. నాకో మహోపకారం చేసి పెట్టు నాయనా! నీ మేలు జన్మ జన్మాలకు మరిచి పోను!'

'ఏమిటత్తయ్యా అది?' అన్నాడు అతులుడు.

'నీకు చాలా మంది స్కూలు కుర్రాళ్ళు, కాలేజీ కుర్రాళ్ళు తెలిసే ఉంటారు. వారిలో ఎవరన్నా-జ్ఞానదను చేసుకొంటారేమో ప్రయత్నించు.'

అతులుడు ప్రయత్న పూర్వకంగా, దుర్గమణి చేతిలోని చెయ్యి విడిపించుకొని అన్నాడు:

'ఊరికే—ఎందుకలా గాభరాపడతా వత్తయ్యా! నేను ప్రతిజ్ఞ...'

వాక్యం తుంచినట్టు ఆగి పోయింది. ఆపై మాట పెకిలి రానే లేదు-తను చేయనున్న ప్రతిజ్ఞ ఏమిటో అతనికే స్పష్టంగా తెలియదు. దుర్గమణి ప్రార్థియ పూర్వకంగా అలా అనడంతో, అతులుడు ఆవేశ పూరితుడై నాడు. ముఖం ఎర్రబడ్డది. కంఠం గాద్గదిక మైంది. తనను తాను సంబాళించుకొని, పోవడానికి లేచాడు.

'అలాగే అత్తయ్యా!' అన్నాడు అతులుడు. 'తప్పకుండా ప్రయత్నించి చూస్తాను...జ్ఞానదా! ఓ జ్ఞానదా!! ఎక్కడున్నావ్ నువ్వు? తమల పాకులు తెచ్చిపెట్టు. నేనింటి కెళ్ళాలి.'

'ఏమేవ్ జ్ఞానదా! వినపించ లేదు టే! నీ అతులుడికి తాంబూలం మిచ్చి పంపు.' అని కేకేసి, అతులునితో అన్నది. 'ఈ పాడు పిల్లకు అందమే గాదు నాయనా, జ్ఞానం గూడా లేదు. చూస్తున్నావుగా, ప్రసాదం తీసుకొని, ఇందాకనంగా, లోపలి కెళ్లింది; ఇంత వరకూ బైటికే రాలేదు. ...ఏమే! తొందరగా ఆకులు పట్టుకురా! అతులుడు వెళ్లి పోతున్నాడు.'

'సరే! అయితే నేనే వెళ్ళి తెచ్చుకొంటూ నత్తయ్యా!' అన్నాడు అతులుడు బయలు దేరుతూ. 'జ్ఞానదా! నువ్వే గదిలో ఉన్నదీ కాస్త చెప్పు.' అంటూనే అతులుడు పడక గదిలోకి వెళ్ళాడు.

ఆకు వక్కలు దగ్గరగా పెట్టుకొని అక్కడ కూచోనున్నది జ్ఞానద.

'ఈ పాడు పిల్లకు తెలివి తేటలూ లేవు. అందమూ లేదు. అరవ య్యేళ్ల ముసలి మొగుణ్ణి అంట గడితే గానీ...' అంటూ లోపలికొచ్చాడు అతులుడు.

జ్ఞానద మాట్లాడ లేదు. ఆకులు, వక్కలు, ఉన్న పళ్ళెన్ని అతులుని చేతి కిచ్చింది.

అతులుడు వెనకగా వచ్చి, ఆకులు అందుకొంటూ అన్నాడు: 'ఈ ఆకులు బాగా ఉన్నాయంటే-నిన్ను అరవయ్యేళ్ళ ముసలాడి కివ్వను జ్ఞానదా! ఇరవైయ్యేళ్ళ పడుచు వాడికిచ్చి, ముడిపెట్టేస్తాను.'

లజ్జాభారంతో జ్ఞానద ముఖం వాలి పోయింది.'

'జ్ఞానదా!' అన్నాడు అతులుడు. 'ఈ రోజల్లా నేను అత్తయ్యతో మాట్లాడుతూ గడిపి వేశాను. మధ్యాహ్నం గూడా అయింది.

ఈ మాటకు గూడా జ్ఞానద మౌనంగానే ఉన్నది.

'నాతో మాట్లాడవన్న మాట! సరే — ఆ బెట్టేమిటో నేనూ చూస్తాను!' అన్నాడు అతులుడు, ఆమె జెడను సగం మేరకు చేతికి చుట్టుకొని లాగుతూ. 'నాతో మాట్లాడవు గదూ! సరే—అలానే బిగబట్టుకొని ఉండు...ఆ హరి చక్రవర్తిలాంటి వగ్గుగాడు, మొగుడుగా దొరికితేగానీ... నేను పోతున్నాను.'

నవ్వుతో గదిలోంచి బైటి కొచ్చాడు. గుమ్మంలో కాలు పెడుతూనే బిగ్గరగా అన్నాడు:

'అత్తయ్యా! బొంబాయి నుండి, జ్ఞానద కోసమని, అమ్మ రెండు గాజులు కొనుక్కు వచ్చింది. ఇలా వచ్చి ఒకసారి చూసి పో'

దుర్గమణి వచ్చింది. వాటి రంగు, పనితనమూ చూసి, ఆమె చాలా సంతోషించింది. అతులునితల్లి నిగూడా అభినందించింది. కావడానికొ గాజులు లోహపువి. కానీ ఆ పని తనం చూస్తుంటే—ఖరీదు పెట్టినా, అవి పట్నాలలోనే గానీ, ఇక్కడ దొరకవని దుర్గమణి అనుకొన్నది.

తల్లి అప్పటికే చాలా సార్లు పిలిచింది. ఇంకా రాకుండా ఉంటే బావుండదనేమో, జ్ఞానద బైటి కొచ్చింది. నిశ్శబ్దంగా తల వంచుకొని నిల బడింది. ప్రప్రథమపు సస్నేహ బహూకృతి నందుకొనడానికై చేతులు చాపి నప్పుడు, జ్ఞానద శరీరం పులకాంకిత మయింది. ఆమె హస్తాలు ప్రకంపించాయి. అలానే అతులుని పాద ద్వయానికి ప్రణమిల్లి, మౌనంగా అక్కడ నుండి వెళ్లి పోయింది.

2

ఆ ముగ్గు రన్నదమ్ముల సమిష్టి కుటుంబంలో నించి, జ్యేష్ఠుడైన గోలోకనాథ్ ఇహ లోకాన్ని చాలించాడు. భర్త చనిపోవడంతోనే స్వర్ణ మంజరి, తన చిన్న మరిది అనాథనాథుని వద్ద కొచ్చి రోజులు వెళ్ళ మారుస్తున్నది. స్వర్ణ మంజరికి తోబుట్టువు లెవ్వరూ లేరు. ఆ కారణంతో తండ్రి గారి ఆస్తి యావత్తూ ఆమెకే సంక్రమించింది. స్వర్ణ మంజరి చరచిరాస్థు లన్నింటినీ అమ్ముకొని, మరిది దగ్గర విశ్రాంతి ననుభవిస్తూ ఉంది.

ప్రియ నాథుడు, అనాథనాథుడు ఒకసారి తీవ్రంగా పోట్లాడుకొన్నారు. ఇంక 'సంధి' అంటూ జరిగేందుకు అవకాశం లేక పోయింది. ఆస్తిపాస్తుల పంపిణీ దాకా వచ్చింది వ్యవహారం. ఉన్న ఆ కాస్త కొంపనూ ఇద్దరూ చెరి సగం పంచేసుకొన్నారు. పంపకాలు పూర్తిఅయ్యాయి. తనకూ, తమ్మునకూ మధ్యగా గోడకట్టాలను కొన్నాడు ప్రియనాథుడు. అనుకోవడం సులభం గనుక అనుకొన్నాడు గానీ, కట్టించడం మాటలా మరి! శక్తి లేక పోయింది. ఆ ప్రయత్నం నుండి విరమించాడు. ఇది జరిగిన కొద్దిరోజులకే అతను జ్వరపడ్డాడు. మందు మాకులులేక, తీసుకొని తీసుకొని ఘోరమైన చావు చచ్చాడు. ప్రియనాథుడు.

రేపు ప్రియనాథుడు చని పోతాడనగా, ఈనాడు గ్రామస్థులంతా అతని మంచం చుట్టూ ముసురు కొన్నారు. వారిని చూచి ప్రియనాథుడు బెంబేలు పడలేదు. ఆ సమయాన అతులుడు కలకత్తాలో చదువుతున్నాడు. పిడుగు పాటు లాంటి ఈ వార్త అతని కందింది. రెక్కలు గట్టుకొని వాలాడు. ఇసుక వేస్తే రాలనట్టుగా జనం మూగారు. వాళ్ళను తొలగ దోసుకొని లోపలికి పోదామని అతులుడు ప్రయత్నిస్తున్నాడు. ఇంతలో జ్ఞానద పిచ్చి దానిలా పరుగెత్తుకుంటూ వచ్చి, అతులుని పాదాలకేసి తల బాదుకొని సాగింది.

చుట్టూ గుమి గూడిన ప్రజకు ఈ దృశ్యం ఆశ్చర్యాన్ని కలిగించింది. తమలో తాము తర్క వితర్కాలు చేసుకొన్నారు. మల్ల గుల్లాలు పడ్డారు. చుట్టూ ఇందరుండగా, జ్ఞానద ఈ పని చేసినందుకు, అతులుడు గూడా సిగ్గుపడ్డాడు. అతను తేరుకొని, జ్ఞానదను లేవదీయ బోయాడు గానీ, జ్ఞానద లేవ లేదు. త్రాచు పాములా అతని కాళ్ళను పెనవేసు కొన్నది. గుండెలు పగిలి పోయేలా ఏడుస్తున్నది.

'మా నాన్నగారు చచ్చి పోబోతున్నారు అతుల్!' అన్నదామె వెక్కి వెక్కి పడుతూ. 'ఆత్రుతతో తల్లడిల్లి పోతున్న ఆయన మనస్సును, కాస్త శాంతింప చేయి అతుల్! నా మూలకంగా వారికి సంక్రమించిన, వేదనలను, ఇక్కడే వదిలి, సుఖంగా, నిర్విచారంగా, వారిని దాటి పోయే టట్టు చూడండి! ఈ దురదృష్ట వంతురాలు—భవిష్యత్తులో గూడా మిమ్మే సహాయమూ కోరదు. నా ముఖాన భగవంతుడెలా రాసి ఉంటే, అలా జరుగుతుంది. అతుల్! ఈ ఒక్కసారి నువ్వు సాయపడు!'

జ్ఞానద వ్యాకుల పాటుతో కలవర పడుతున్నది. అసంఖ్యాకమైన, విచారాలు, వేదనలు, రోదనలు, బాధలు, దిగుళ్ళు, తనలోనే సమయింప జేసుకొని ప్రియనాథుడు మృత్యు ముఖంలోకి పోనున్నాడు. ఈ విచారం వల్లనే, సమయా సమయాలను, ఉచితా నుచితాలను, మంచి చెడ్డలను, జ్ఞానద విచారించలేక పోయింది.

వస్తుతః అతులుడు శాంత స్వభావుడు. జ్ఞానద చేసిన ఈ 'అనుచిత కార్యం' అతనికి జాలి కలిగించింది. కానీ అది బైటపడకుండా జాగ్రత్త పడ్డాడు. కారణం చుట్టూ మునిరిన ముది సమాజం! దానికి మంచి చెడులూ

౨

నిర్మలయిల్లు. ముందుగది. మధ్యనొక గుండ్రనిబల్ల. బల్లమీద ఖద్దరు గుడ్డ. దానిమీద వేణు వాయిస్తున్న కృష్ణ విగ్రహం. బల్లకటూ యిటూ కుర్చీలు. ఒకపక్కగా రెండుకుర్చీలు.

ఒక పడకకుర్చీమీద నారాయణమూర్తిగారు పడుకుని 'హిందూ' చదువుకుంటూ వుంటాడు. వయస్సు 50. కణతలు నెరిసినయి. మోచేతులదాక చేతులున్నచొక్కా. 'నీర్కావిపంచ. వెండిఫ్రేము కళ్ళ అద్దాలు.

(మనోహరరావు ప్రవేశించి)

మనోహరరావు

నమస్కారమండీ! మిస్ నిర్మల యింట్లో లేరూ?

నారాయణమూర్తి

(పేపరు కళ్ళ కడ్డంతీసి అతన్ని వొకసారి యెగా దిగా చూసి) లోపలవుంది. కూర్చోండి. మీ పేరు?

మనోహరరావు

మనోహరరావు (కూర్చుంటాడు.)

నారాయణమూర్తి

ఓహో! మీరేనా? మాఅమ్మాయితో చదువుకుంటున్నారుగదూ? చెప్పింది. సంతోషం! ఊఁ మీయింటిపేరు?

మనోహరరావు

(స్వ) చచ్చా (ప) కామరాజువారు.

నారాయణమూర్తి

కామరాజువారు! నియోగులు! చాలా పేరుమోగిన కుటుంబమే! కామరాజు నరసింహారావు గారని, [illegible] 1914 లో ఎగ్జిక్యూటివ్ యింజనీయర్ గా వుండేవారు. చాలా పెద్దప్రయోజకుడు, పాపం హఠాత్తుగా చచ్చిపోయినాడు. ఇద్దరు పిల్లలుండాలికూడా.

మనోహరరావు

హుఁ! వారు మానాన్నగారేనండీ!

నారాయణమూర్తి

ఆ! ఏమిటి! నరసింహారావు పంతులుగారి కుమారుడివా నువ్వు? చెప్పవేం? నేను సర్వీసులో వుండగా పాలు తాగుతున్నావు నువ్వు? ఇప్పుడు మీ అన్నయ్య యేం చేస్తున్నాడు?

మనోహరరావు

మొన్ననే యమ్. ఏ. ప్యాసు అయినాడు ఫస్టుక్లాసులో. యఫ్. సి. యస్.కు కడదామనుకుంటున్నాడు.

నారాయణమూర్తి

మరి, మీ అమ్మగారు ఖులాసాగా వున్నారా?

మనోహరరావు

ఆ! అందరం యిక్కడేవున్నాము. నిర్మల......

నారాయణమూర్తి

ఆఁ ఆ! మరిచిపోయినాను. అమ్మాయి పూజచేసుకుంటోంది. యఫ్. ఏ. పరీక్షయినా ఆతల్లి నేర్పిన పద్ధతులు యింకా పోలేదు...నిర్మలా!

(లోపలనుంచి)

ఓయ్! వొస్తున్నా.

నారాయణమూర్తి

ఇంకా కాలా? నీస్నేహితు డొచ్చాడు, కామరాజువారబ్బాయి.

(లోపలనుంచి)

వొస్తున్నాను. క్షమించమనండి. క్షణం.

(నిర్మల ప్రవేశిస్తుంది. వయస్సు 20. పచ్చనిశరీరం గుండ్రని మొగం. మధ్యపాపిడి. మొగాన చిన్నకుంకంబొట్టు. జడ సగందాకా వదులు వేసివుంటుంది. చెవులకు పూనా తాటంకాలు. వేషం అంతా ఆధునికం. వెండిపళ్లెంలో కొబ్బరిముక్కలు తెచ్చి బల్లమీదపెట్టి మనోహరరావు వంకచూసి)

నిర్మల

నమస్కారమండీ! క్షమించాలి మీరు, యింతసేపు కూర్చోబెట్టినందుకు.

నారాయణరావు

మనవాళ్లే! వాళ్ళనాన్నగారూ నేనూ ఒక జిల్లాలో పని చేశాం. కామరాజు నరసింహారావు పంతులుగారని—

నిర్మల

అప్పుడే వచ్చి రెండుక్షణాలు కాలేదు. ఇంత భో[illegible] ఎప్పుడు లాగేరండి! ఈ పెద్దవాళ్ళ కిదో స్వభావం! కులం, గోత్రం, తండ్రిపేరూ, ఇంటిపేరు ఇవన్నీ దేనికండీ? ఆధునిక సమస్యలమీద వారి అభిప్రాయాలేమిటో అడగరాదూ? (మనోహరరావువైపు చూసి) మా గృహం పావనంచేసినందుకు చాలా సంతోషమండీ! (కూచుంటుంది)

మనోహరరావు

నారాకతో మీ గృహపావనం అయిందో లేదోగాని ఒక మహాభక్తురాలి సందర్శనంతో నా జన్మమట్టుకు పావనం అయింది. మీరు వైష్ణవులా, శైవులా మరి...

నిర్మల

చాలెద్దురు. చూడండి నాన్నగారూ! నేను పూజచేసుకుంటున్నానని నన్ను అల్లరిచేస్తున్నారు. ఈయన ఒక పెద్ద నోషలిష్టులెండి! మొన్ననే "దేముడున్నాడా లేడా?" అనే విషయంమీద డిబేటింగ్ సొసైటీ లో మాట్లాడేరు. ఆస్తికులందరూ నాస్తికులయినారు దాంతో!

నారాయణమూర్తి

మరి నువ్వింకా పూజలు చేస్తునే వున్నావే!

మనోహరరావు

బాగా అడిగేరు! కారల్ మార్క్సు వచ్చినా భారత స్త్రీ భగవద్భక్తి నశించదు. నేనేమిటి? జోడిజంగా...

నిర్మల

నా భక్తి జోలి దేనికిగాని మీ గీతాలు నాలుగు చదువుదురూ! ఈయన పెద్ద కవీశ్వరుడు కూడా, నాన్నగారూ!

నారాయణమూర్తి

అట్టాగా! నరసింహారావు పంతులుగారు కూడా, కవి గాకపోగాని, చాలా కవిసత్కారం, అవీ......

నిర్మల

అబ్బ! మనోహరరావు పంతులుగారి సంగతి మాట్లాడుతారూ! ఎప్పుడో పోయిన నరసింహారావు పంతులుగారి సంగతి యెందుకు? (మనూను చూసి) చదవరూ?

మనోహరరావు

ఏం చదవనూ? భక్తి మీద నేనేమీ రాయలేదు.

నిర్మల

చాల్లెండీ! భక్తి మీద రాయకపోతే ప్రేమమీద రాశారుగా! అవి చదవండి పోనీ!

మనోహరరావు

(కొంచెం ఆలోచించి) వెనకెప్పుడో "హృదయవీణ" అనిపద్యాలు వ్రాశాను. అందులోవి చదువుతాను.

ఇది ధ్వనింపదు మీరు ధ్వనింపుమన్న
ఇది శమింపదు తాను ధ్వనించుచున్న
స్వాభిలాషానువర్తి, స్వేచ్ఛాప్రవృత్తి
ఇది మహాచిత్రమైన నాహృదయవీణ!

పాడనే పాడ దీవీణ, పాడెనేని
నవ్య మధురకవిత్వ గానమ్ము వెడలు
ఆ సుధాగానలహరులయందు సతము
నేను యానింతు ప్రేమనౌకా నియుక్తి!

లేదొక చితారునే సవరించు శక్తి
ఇన్ని గతు లిన్నితీగెలు నిన్ని శ్రుతులు
నున్న యిట్టి విపంచి నా కొసగినాడు
ఏమి యొనరించుకొనెనో సర్వేశ్వరుండు!

నారాయణరావు

బాగావుంది కవిత్వం. కంఠంకూడా మంచి శ్రావ్యమైందే! (నిర్మలవంకచూసి) నువ్వుకూడా ఒక్క కీర్తన పాడతావుటమ్మా!

నిర్మల

చంపేరు! నేనేమీపద్యాలు రాయలేను, పాడంగానికి. త్యాగరాయకృతి ఒకటి పాడతాను.

*

(వరచూపు... అనే త్యాగరాయకృతి పాడును)

నారాయణరావు

స్నేహితులిద్దరూ సంగీతపాటకులు! చాలా బాగుందోయ్! (మనోహరరావు వీపుమీద చరిచి) నేను కాస్త బజారుదాకా పోయివస్తాను. అప్పుడప్పుడు కనబడుతూ వుండు! (వెళ్ళిపోతాడు)

నిర్మల

మా నాన్నగారు, చాలా నవీనాశయాలు వున్నవారయినా యింకా పూర్వవాసన పోలేదువారికి. చాలా కష్టపడి పాడేరు. కాస్త దేముడిప్రసాదం పుచ్చుకోండి!

మనోహరరావు

ఇదంతా భ్రమరకీట న్యాయంగా వుందే? భక్తిశూన్యులకు భక్తి పుట్టిస్తున్నారు?

నిర్మల

మీ మెత్తిపొడుపు మాటలకేంగాని, సంగీతం, కవిత్వం, వక్తృత్వం ఇన్ని గుణాలు ఎల్లా సంపాదించారండీ

మనోహరరావు

నన్ను మెచ్చుకున్న ఈమా సుకుమారులు నాకు మొట్ట మొదట నేటికి కనబడ్డది. ఒక్క పద్యాలు రాయడం గాని, తక్కిన గుణాలన్నీ మీలోనూ ఉన్నాయిగా! మొన్న మన కాలేజి యూనియన్‌లో మీ స్త్రీ ఉపన్యాసం, మా అన్నయ్యలాంటి సినిక్ కూడా మెచ్చుకున్నాడు. ఇప్పుడు మీరు పాడిన పాట ఎవరైనా మెచ్చుకుంటారు.

నిర్మల

ఎప్పుడూ, దూరాన్నించి చూసి, కలానా అనుకోవటమే గాని, వారి పరిచయం కలుగలేదు. ఎప్పుడైనా ఓమాటిక్కడికి తీసుకురాకూడదూ? మొన్న త్రివేణిలో వారి వ్యాసం చదివాక వారిని చూడాలని చాలా కుతూహలంగా వుంది.

మనోహరరావు

రేపు మన యూనియన్‌హాల్ డే వస్తోందిగా. ఆవేళ డ్రామ్యాస్ చేస్తానులెండి! వాటికి లెక్చర్లిచ్చే అవకాశాలుంటే చాలా సరదా!

నిర్మల

థాంక్సు! పాటపాడి అలిసిపోయినాను. కాస్త టీ తాగనీ!

మనోహరరావు

దేనికండీ, మీకు బాధ!

నిర్మల

బాధేముందిదీంట్లో? బెట్టుచెయ్యకండి మరి! (లోపలికి పోయి రెండుకప్పుల్లో టీ తెచ్చి బల్లమీద పెట్టి) తాగండి!

మనోహరరావు

ధన్యవాదాలు! (తీసుకొని తాగుతాడు. తాగంగానే నిర్మల సాసరూ కప్పూ అందుకుని)

నిర్మల

ఎల్లా వుందండీ, టీ?

మనోహరరావు

అనవసరమయిన తీపిలేకుండా కేవలం టీలాగా వుంది.

నిర్మల

"భౌతికవాసనలేని మానసికానందం" లాగా వుందా?

మనోహరరావు

విసిరారు, విసురు! (గడియారం వంకచూసి)ఆరయింది వెళ్తాను (లేచి) మీ సంగీతానికీ, సంభాషణకీ, టీకీ...

నిర్మల

ధన్యవాదాలు!

మనోహరరావు

ఆమాట మీ తరఫున అన్నారా నా తరఫున అన్నారా?

నిర్మల

ఉభయుల తరఫునానూ!

మనోహరరావు

పోనీండి! చిక్కు తీరింది! నేను వెళ్తున్నాను. మీ నాన్న గారితో చెప్పండి. (నమస్కరించి వెళ్ళిపోతాడు)

(నిర్మల అతను వెళ్ళేక మెల్లిగా పాడుతూ ఆ టేకి పూలు తీసుకుని లోపలికి వెళ్తుంది)

తెర

'ఏమేమో ఘుమఘుమలతో, ఓదార్పులతో నీకు ఆకలి లేకపోతే లేకపోవచ్చు. అందరికీ అలానే ఉండదు. నీకోసమని ఇంటిల్లపాదీ పస్తులుండరు శాస్త్రీ! ఒక్కసారి, ఇలా బైటికొచ్చి చూడు! ఎంత ప్రొద్దెక్కిందో తెలుస్తుంది.'

దుర్గమణి బైటకు వచ్చి చూచింది! నిజమే! చాలా ప్రొద్దెక్కింది! కూతురును పిలుస్తూ లోపలి కడుగేసింది. స్వర్ణమంజరి మనస్సు కాటుదిన్నట్లయింది. తీవ్రంగా దుర్గమణివేపు చూసింది.

'బాగానే ఉంది మీ మేళం! ముందెళ్లి వంట పని చూడు. తీరిగ్గా నీ గారాల కూతుర్ని తరువాత లాలించవచ్చు. ఈ రోజు జరిగిందేదో జరిగి పోయింది. ఇక ముందు పిల్లా జెల్లా ఈ విధంగా ఆకలితో అలమటించడమనేది జరగడానికి వీల్లేదు. జరిగితే నేను సహించేదీ లేదు.'

అన్నది సంతానహీనయైన స్వర్ణమంజరి, సంతానవతియైన మూడో తోడికోడలు పిల్లలకు కష్టం కలిగితే సహించలేనన్నట్లు. ఈ మాటలని, జవాబు కోసం గూడా ఎదురు చూడకుండా, సర్రున ఇంట్లోకి వెళ్ళి పోయింది.

ప్రియనాథుడు చనిపోయినప్పట్నుంచీ, దుర్గమణి మరిది గారింట్లోనే ఉంటూ, వంట పని చేస్తున్నది. ఈ బాధ్యత గూడా లేకపోవడం వల్ల, పెద్దకోడలకూ, చిన్నావిడకూ కావలసినంత తీరిక దొరికింది. ఈ తీరికను, ఇరుగు పొరుగమ్మలతో 'మా యింట్లో ఇప్పుడు ఖర్చు తెగ పెరిగి పోయిందమ్మా!' అని చెప్పుకోవడంలో వినియోగిస్తున్నారు. దుర్గమణిని, జ్ఞానదను గురించి, అవాకులు, చెవాకులు ఆడిపోసుకోవడంలో ఖర్చు చేస్తున్నారు.

ఒక్క ముక్కలో చెప్పాలంటే, అనాథనాథుడో డెయిలీ ప్యాసింజరు లాంటివాడు. ఏ పరిస్థితుల్లోనూ, అతగాడు ఉదయం ఎనిమిన్నర గంటల బండిలో ఆఫీసుకెళ్లి పోవాలి. ఆ కారణాన అనాథనాథునికి ఉదయమే భోజనం చేయడం రివాజయింది. అతని భోజనాన్ని గురించి—దాదాపు ప్రతిరోజూ, పెద్దావిడా చిన్నావిడా, ఏదో ఓ విధంగా మాడావిడి పడుతుండేవాళ్ళు. కొన్ని సందర్భాలలో పొట్లాటలు గూడా అయ్యేవి.

ఈ పద్ధతిలో చాలాకాలం గడిచింది. కానీ అన్ని రోజులూ ఒక్కలాగా ఉంటాయా మరి? ఈ రోజు ఉదయమే చిన్న తుఫాను రేగింది. పనిమనిషి, ఇంకా నిద్రపోతున్న చిన్నకోడలిని లేపి అన్నది:—

'అమ్మగారూ! ఏడుగంటల ప్రొద్దెక్కింది. ఇంకా పాయిలో పిల్లి లేవనే లేదు. కాస్త మీరన్నా పొయ్యి రాజేయండి. లేకపోతే...'

చిన్నకోడలు గుగ్గిలంలా భగ్గుమన్నది.

'ఏమే! పొయ్యి రాజేయడానిగ్గూడా నేనే లేవాలా? రెండో అక్కయ్యగారు, ఏడు గంటలయినా నిద్రలేవ లేదా ఏం?' అన్నది చిన్న కోడలు.

'అదేమిటమ్మా? ఆమెగారు ప్రొద్దుటే లేచారు.'

'మరింకేం? నన్ను లేపడ మెందుకే?'

'లేచి, బుట్టా తట్టా సర్దుకొంటున్నారండీ!'

'అలాగా?'

'అవునండీ! హరిపాలెం వెడతారేమో మరి! నాకు తెలియదు.'

ఈ చివరిమాట వినడంతో చిన్న కోడలికి నిన్న జరిగిన ఎన్నో సంగతులు స్ఫురణ కొచ్చాయి. ఇలా తమ 'పీడ' విరగడై పోతున్నందుకు—నిజంగా—ఆవిడెంతో సంతోషించవలసింది. కాకపోగా ఆమె కోపంతో తారామండలానికి లేచింది.

'ఏమిటేమిటీ? వారంతట వారే వెడుతున్నారా? నిజంగానా? అయితే బాబుగారికి ఈసంగతి తెలుసా? వారే వెళ్ళమన్నారా ఏమిటి? పోనీ, పెద్దక్కగారి కన్నా ఈ సంగతి తెలుసునటే!'

'బాబుగారి సంగతి నాకు తెలియదు గానండి - స్వర్ణమంజరిగారు మాత్రం ఈ పూటే వెళ్ళిపొమ్మన్నారండి.'

'అలాగా! అయితే మంచిదే! వారిష్టం! వారెప్పుడెళ్ళినా అభ్యంతరము లేదుగానీ, ఎనిమిది గంటల కల్లా భోజనం సిద్ధంగా ఉండాలని మాత్రం వారికి చెప్పు.'

పని మనిషి చెప్పడానికి కదిలింది. అంత దాకా గూడా చిన్నావిడ ఆత్రం ఉండబట్టలేక, తనే స్వయంగా దుర్గమశి దగ్గరి కెళ్ళింది.

'చిన్నక్కా! నువ్వెడుతున్నా వన్న సంగతి మా కెవరికి తెలియనే తెలియదు. సరే మీ యిష్టం! అలానే వెళ్ళవచ్చుగాని, నే చెప్పేది

యిదంతా ఒక పెద్ద పిక్నిక్.

విశ్వాసరావు

నీ పిక్నిక్కీ, నీకూ ఒక పెద్ద సలాం. ఇవన్నీ నాకు చేతగావు.

వేణుగోపాలం

చేతగానివాడు ఆ ప్రయమే పెట్టుకోగూడదు. ప్రేమ అంటే ఏం మజాగా అనుకున్నావా? ఈ కాలం ఆడవాళ్ళకి ఎంత తైరుకొడితే అంత సానుకూలా అవుతుంది వ్యవహారం!

విశ్వాసరావు

నేను తైరూ కొట్టలేను, మోహూ కొట్టలేను.

వేణుగోపాలం

ముద్దకలిపి నోట్లోపెడితే, మింగుతావ్!

విశ్వాసరావు

నీ మొఖం! ప్రేమ అనేది ఒక పెద్ద తుఫాను. అది ఎప్పుడొస్తుందో, ఎందుకొస్తుందో ఎవ్వరికీ తెలియదు. అవ్యాజంగా, అప్రయత్నంగా, అది సన్నిహితమౌతుంది. నీ పిక్నిక్‌తో కలిగేది విభ్రమ! అది ప్రేమగాదు. స్త్రీ హృదయం అంత తేలిక కాదు. అన్నిటికన్నా ఇందులో వున్న అసంబద్ధత నువ్వు గ్రహించలేవు.

వేణుగోపాలం

ఏం అసంబద్ధత వుంది యిందులో?

విశ్వాసరావు

రెండు కత్తులు ఒక ఒరలో యిమడవు!

వేణుగోపాలం

(ఆలోచించి) ఓరి వెర్రిమొహమా! యిదా నీ సందేహం! ఛా! ఛా! మనుకీ, ఆవిడకీ అల్లాంటి అభిప్రాయం ఏమీ వున్నట్లు కనపడదురా! వాడూ వాడి ఆదర్శాలు, వాడిల్లాంటివాటికి పనికిరాడ్రా అసలు! ఛా! ఛా! అల్లాంటిదేమీ లేదు.

విశ్వాసరావు

(నిజమేనా అన్నట్లుగా చూస్తాడు)

వేణుగోపాలం

ఎందుకల్లా చూస్తావు? నేను చెప్పింది నిజంఅంటేనిజం!

విశ్వాసరావు

(ఏదో ఆలోచిస్తూ వుంటాడు. ఇంతలో చేతులో పుస్తకాలు పట్టుకుని మనోహరరావు ప్రవేశించి, వేణువంక చూసి)

మనోహరరావు

ఎప్పుడొచ్చావురా?

వేణుగోపాలం

ఇప్పుడే, అరగంటసే పయిందిరా! నువ్వెక్కణ్ణుంచి?

మనోహరరావు

నిర్మల యింటిదగ్గిర్నుంచి. లైబ్రరీ పుస్తకాలేవో ఆవిడ దగ్గిర వుండి పోతేను, వెళ్ళిపట్టుకు వస్తున్నాను.

వేణుగోపాలం

పుస్తకాలు పట్టుకురావటమేనా ఇంకా యేమైనా ...

మనోహరరావు

(తీక్షణంగాచూసి)ఉచ్చమూ నీచమూ తెలియనీకు!

వేణుగోపాలం

(విశ్వాసరావువంక 'చూశావురా' అన్నట్టుచూస్తాడు)

మనోహరరావు

ఏమిటది?

వేణుగోపాలం

(విశ్వాసరావువంకిచూసి) అడుగు!

విశ్వాసరావు

ఏంలేదురా!

వేణుగోపాలం

ఏం లేదేమిటి? నీ మొహం దాపరికం నువ్వూను. ఇదిగోరా మనూ! ఆవేళ యూన్యుస్ హాల్ గో నాటకంచూచీ,

వీడి మనస్సంతా నీ స్నేహితురాలిమీద లగ్నమై ముహూర్తమై...

మనోహరరావు

హు! ప్రేమఅనేది యిద్దరు వ్యక్తులు ఒకళ్ళకొకళ్ళు నచ్చి, ఏర్పరచుకుండే పవిత్రమైన సంబంధం. అందులో మూడోవారికి స్థానంలేదు.

వేణుగోపాలం

ఆమాట నిజమేకాని, మూడోవాళ్ళు జోక్యంకలిగించుకోకపోతే, యీవ్యవహారం తేలేట్లులేదుగనుక...

మనోహరరావు

అదంతా నాకుతెలియదు. ఆనాటినుంచీ నిర్మలలో గూడా ఏదోమార్పు కలిగినట్లుగానే వుందిమరి! అంతకంటే నాకేమీ తెలియదు. తెలుసుకోటం ధర్మమూకాదు!

వేణుగోపాలం

కంగ్రాచ్యులేషన్స్‌రా భాయీ! షేక్‌హేండ్ యిల్లా పారెయ్యి! (విశ్వాస్ చేయిపట్టుకు నలుపుతాడు)

విశ్వాసరావు

అబ్బ! ఎందుకూ?

వేణుగోపాలం

ఎందుకేమిటి? అక్కడకూడా రియాక్షన్ కలిగింది.

ఇక ఇన్‌టర్వ్యూనే మిగిలింది. రైటో! ఒకేయ్! నువ్వేమీ తొందరపడొద్దు. ఆడదానికి కాకపుడితే అదే ఒంగొంగి వస్తుంది. మనంగా ఇనిషియేటివ్ తీసుకుంటే స్టేల్ అయిపోతాం.

మనోహరరావు

వాళ్ళు గొడవేదో వాళ్ళుచూసుకుంటారు. మధ్య నీకెందుకురా?

వేణుగోపాలం

ఇంకెందుకురా దిగులు? ఆవిషయమ్మీద వీడో అథారిటీ! వీడామాట అన్నాడా, అక్కడేదో తుక తుక పుట్టిందన్నమాటే! నువ్వావిడతో ఓపికబట్టి.

విశ్వాసరావు

చిత్తం.

వేణుగోపాలం

చిత్తమే యిన్నిచిక్కులు తెచ్చిపెట్టేదిన్నీ! రారా మనూ! నీతోకాస్త మాట్లాడాలి! (వెళ్తానన్నట్లు తల వూపి యిద్దరూ వెళ్ళిపోతారు. విశ్వాసరావు సిగరెట్ కాలుస్తూ ఆఫొటోవంకే చూస్తూవుంటాడు.)

తెర

౪

నారాయణమూర్తి గారి యింటి ముందు తోట. నిర్మల యేదో పుస్తకం చదువుతూ కూర్చుని వుంటుంది. శారద వెనకనుంచి రెండు గులాబిపువ్వులు పట్టుకు ప్రవేశిస్తుంది. శారద వయస్సు 25 కు పైన. చామనఛాయ. నిరాభరణ. చాలా వైదుష్యమూ, ఠీవీ ప్రదర్శించే విగ్రహం. నిర్మల స్నేహితురాలు. మెల్లిగా వెనకాలగా వెళ్లి తలలో పూలు పెట్టబోతుంది.

నిర్మల

(వెనక్కి తిరిగి) అమ్మ దొంగా! ఎవరో అనుకున్నాను.

శారద

ఊఁ! ఎవరొచ్చిందీ ఏం తెలుస్తుంది నీకు? ఎవరో అనుకుంటావుమరి అనుకోవూ?

నిర్మల

ప్చ్! చాలేద్దూ! రాంగానే మొదలు... ఎక్కడివి గులాబిపూలు? ఎంత చక్కగా విచ్చినయ్యో?

శారద

మీయింట్లోవే! విచ్చేరోజువస్తే విచ్చకేంజేస్తాయి? విచ్చితే ఎవళ్లో ఒకళ్లు తల్లో పెట్టుకోకేంచేస్తారు?

నిర్మల

కూర్చో! పెద్ద యోగమూర్తిలాగ, చూచుని కయ్యానికి కాలు దువ్వుతున్నావు! విచ్చిన పువ్వల్లా ఎవరితల్లోకో పోవాలని యేమిటి సిద్ధాంతం? ఎన్ని పూలు విచ్చి ఎవరితల్లోకీ పోకుండా వాడిపోతున్నయి?

శారద

పాపం! విచ్చి ఎవరితల్లోకీ పోకుండా వాడిపోతోంది యీపువ్వు! (నిర్మల చెంపమీద చిటికవేసి కూర్చుంటుంది.)

నిర్మల

(చెంపమీద చెయ్యిపెట్టుకుని) నోటికీ చేతికీ హద్దూ పద్దూ లేదు!

శారద

ఆహద్దులూ పద్దులూ మాకు లేవే! ఏమిటి ఆపుస్తకం?

నిర్మల

చూడూ! (అని చేతికి అందిస్తుంది)

శారద

(చూసి) "విరహవిపంచి" ఓహో! ఇదా కథ? ఏమో, ఈవిరహం వ్రాసే వాళ్ళలో విశ్వాసం లేదు నాకు. ఆ విపంచి మోగినంతసేపు మోగి మూగదై ఊరుకుంటుంది.

ఆపద్యాలగొడవ నాకెందుకుగాని, ఏమంటున్నాడు విశ్వేసరావుగారు?

నిర్మల

ఛాల్లెద్దూ! ఎవరయినా వింటే యేమనుకుంటారు? ఆయన యేమనుకుంటున్నారో నాకేం తెలుసును?

శారద

నిర్మలా! నీకన్నా నేను పెద్దదాన్ని! నువ్వెంత నాకేం తెలుసని తప్పించుకున్నా, ఆ అరమూతలు పడ్డ కళ్లూ, ఆ చిక్కిపాలిపోయిన చెక్కిళ్లూ, ఆపరధ్యాన్నం అన్నీ చూసే వాళ్లకు అంతా తెలియచేస్తున్నయి. ఎన్నాళ్లీ చిత్తావేదన?

నిర్మల

చిత్తావేదనపడటానికి నేనేం చిత్రాంగి ననుకున్నావా? (పక్కకిచూసి) నాన్నగారు!

(నారాయణమూర్తిగారు చేతులో ఏదో వుత్తరం పట్టుకుప్రవేశిస్తారు)

శారద

నమస్కారం బాబుగారూ!

నారాయణమూర్తి

సుఖీభవ! ఎప్పుడొచ్చావమ్మా!

శారద

ఇప్పుడే ఒక అరగంట సేపయింది.

నారాయణమూర్తి

అల్లాగా! ఏమిటి మాట్లాడుతున్నారు?

శారద

ఏమీ లేదు! నిర్మలయేదో చిక్కినట్లు కనబడితేను, ఏమిటా అని విచారిస్తున్నాను. (చిరునవ్వు నవ్వుతుంది)

నారాయణమూర్తి

అవునుమరి! డాక్టరు చదివే స్నేహితురాలున్నందుకు ఆమాత్రం విచారించకపోతే యెల్లా? కొన్నాళ్ళబట్టీ పిల్ల యేదో చిక్కి పరధ్యాన్నంగా వుంటోందమ్మా! ఏమిటా అని నాకూ ఆలోచనగా నేవుంది. అమ్మాయీ! లోపలికి పోయి నా జోడుకాస తెచ్చిపెట్టు!

నిర్మల

(శారదవైపు చూసి "జాగ్రత్త" అన్నట్లు బెదిరించి వెళ్లిపోతుంది)

శారద

అదీ డాక్టర్లు కుదిర్చే జబ్బుకాదు బాబుగారూ!

నారాయణమూర్తి

అమ్మాయి మనస్సులో యేదో ఆలోచన ప్రవేశిం

చిదమ్మా! తల్లిలేని పిల్ల మనస్సులో సంగతులు తండ్రి కెల్లా తెలుస్తాయి చెప్పు! చిన్నప్పటినుంచీ స్నేహితులు! దాని మనస్సులో సంగతి నీకు తెలియకుండా వుంటు దా!

శారద

తెలియడాని కేముంది? అదేమంత చిక్కు సంగతిగాన.

నారాయణమూర్తి

కాస్త విప్పి చెప్పవమ్మా! నేను కాస్త పూర్వ కాలపువాణ్ణి!

శారద

ఏమీ లేదు. మీ యింటికి కష్టపడప్పుడు వచ్చే మనోహరరావు లేడూ, అతని అన్నగా రున్నాడు, విన్యాస రావని...

నారాయణమూర్తి

ఆఁ ఆఁ! ఆ యం.ఏ. ప్యాసు అయిన కుర్రాడు. పోనీ యీ కాలంలో చదువుకున్న ఆడ పిల్ల లందరిలాగా కాకుండా అమ్మాయి బుద్ధి చాలా యోగ్యుడిమీద నిలిచింది.

నిర్మల

(కళ్ళజోడుతో ప్రవేశించి) కళ్ళజోడిదిగో నాన్న గారూ!

నారాయణరావు

(అందుకుని పెట్టుకుని) మామయ్యదగ్గరనుంచి ఉత్తరంవచ్చిందమ్మా! (ఉత్తరంవిప్పి చదువుతాడు)

"బావగారి దివ్యసన్నిధికి

మీ వద్దనుంచి బొత్తుగా వుత్తరం లేక. మీ క్షేమం, చి॥ నిర్మల క్షేమం తెలియలేదని అమ్మగారు కలవరిస్తున్నారు. ఆమెకు పెద్ద వయస్సు వచ్చింది. యుక్త వయస్సు వచ్చిన మనమరాలి పెళ్ళిచూసి ప్రాణాలు విడుస్తానని గోల చేస్తోంది. యోగ్యమయిన సంబంధంచూసి దాని వివాహంసాగతి తలపెట్టవలెనని ఆమె కోరిక."

చూశావుటమ్మా! మామయ్య యెల్లా రాస్తున్నాడోనూ?

నిర్మల

ఆయనకేం? ఆయన అల్లాగే రాస్తాడు! పెద్దవాళ్ళ చావుకీ, పిల్లలపెళ్ళికీ ఏమిటో సంబంధం?

శారద

ఈబుకాయింపులకేం లే? ఏం లేక బాబుగారూ! ఆ విశ్వాసరావుగారి దగ్గరకెళ్ళి......

నిర్మల

ఛాల్లే వూరుకో! (పళ్ళుకొరుకుతుంది)

నారాయణమూర్తి

ఫరవాలేదు లేవమ్మా! నువ్వేమీ కానిపన్లే కోర లేదు. అతనయితే నీకనుకూలమేగా? ఆ విషయమై ప్రస్తావించనా?

నిర్మల

(మాట్లాడదు)

శారద

సందేహమెందుకూ? నేను చెప్పేనుగా!

నారాయణమూర్తి

ఊ!...చలిగాలి వేస్తోంది. లోపలికి పోదాం రండి. (అందరూ లోపలికిపోతారు)

తెర

విశ్వాసరావుయిల్లు. నేలమీద కూర్చుని మహాలక్ష్మమ్మగారు వత్తులు చేసుకుంటూ వుంటుంది. విశ్వాసరావు రబ్బరు బంతితో, గోడ కొడుతూ ఆడుకుంటూ వుంటాడు. మనోహరరావు కుర్చీమీదకూర్చుని యేదో చదువుతూవుంటాడు. గోడ వైపుగా రెండుకుర్చీలు ఖాళీగావుంటయి.

మహాలక్ష్మమ్మ

ఎన్నేళ్లొచ్చినా, పసిపిల్లాడి పనులు మానవుగదా, నాయనా?... మీదబడుతుందిరా, మైలపడిపోతులమతాను.

విశ్వాసరావు

మీదబడితేయేమవమ్మా! రబ్బరుబంతులూ రాచిప్పలూ ఒకదేశంనించే వచ్చినయి. రాచిప్పలకు లేనిమైల రబ్బరుబంతుల కెక్కణ్ణుంచి వచ్చింది? ఆ వత్తులేం చేసుకుంటావుగాని, బంతి ఆడుకుందాంరా!

మహాలక్ష్మమ్మ

ఏడిశావు! పెద్దాచిన్నా, వరసావాయీ యేమీ లేవు నీకు. పాతికేళ్లొచ్చినయి. పెళ్ళయినా చేసుకో! ఆపక్కయింటి వాళ్ళకుమల్లే యిద్దరూ బంతి ఆడుకుంటూ కూర్చోవచ్చును.

విశ్వాసరావు

పెళ్లిచేసుకోకపోతే, బంతిఆడుకుండేవాళ్లే దొరకరు టమ్మా? పెళ్లిచేసుకోవటం బంతి ఆడుకుందానికేనా?

మహాలక్షుమ్మ

ఆ కళ్యాణఘడియొచ్చి, ఆమూడు ముళ్లూ పడితే, ఏమయినా చేసుకోవచ్చును. నీయీడువాళ్ళందరికీ పెళ్ళయింది. అందరూ తండ్రిలేని పిల్లలు, హద్దూపద్దూ లేదంటున్నారు...

మనోహరరావు

(తలెత్తి) ఎవడమ్మా! ఆమాటన్నది? లోనువగా మాట్లాడకు!

మహాలక్షుమ్మ

తోడయినావుగద, అన్నగారికి! ఏయీడున కావాలి సింది, ఆయీడునకావాలి! బెండకాయ ముదిరినా బ్రహ్మచారి ముదిరినా పనికిరావుట.

విశ్వాసరావు

(ఆట ఆపి కూర్చుని) అధికాదమ్మా! బెండకాయ ముదిరినకొద్దీ కూరకు పనికిరాదుకాని, విత్తనానికి కానాలంటే యెంత ముదిరితే అంతమంచిది! అదిగాక, నీకు నచ్చింది, నాకునచ్చదు, నాకునచ్చింది నీకునచ్చదు...

మహాలక్ష్మమ్మ

సరేలే నాయనా! కులమూ, గోత్రమూ చూసి, చిన్నదో పెద్దదో నీయిష్టంవచ్చిన పిల్లని చేసుకో! చేసుకుందిచాలు.

మనోహరరావు

అంతవరకూ రాజీ పడ్డావుగద! బ్రతికాము!
(బయటనుంచి ఎవరో "నేనురావచ్చునా?")

విశ్వాసరావు

ప్లీజ్ కమిన్!
(నారాయణమూర్తి గారు ప్రవేశిస్తారు. మహాలక్ష్మమ్మగారు లేచి పక్కగా నుంచుంటుంది.)

మనోహరరావు

హల్లో! నమస్కారమండీ! దయచేయండి! (విశ్వాసరావువంక చూసి) అన్నయ్యా! నిర్మలతండ్రి నారాయణమూర్తి పంతులుగారు. (నారాయణమూర్తివంక చూసి) మా అన్నయ్య, విశ్వాసరావు.
(విశ్వాసరావు నమస్కరిస్తాడు. నారాయణమూర్తి ప్రతి నమస్కరిస్తాడు.)

మనోహరరావు

మామీద యింతకృప చూపినందుకు ధన్యవాదాలు!

(మహాలక్ష్మమ్మగారి వంకచూసి) అమ్మా! నారాయణ మూర్తి పంతులుగారు. నాస్నేహితురాలని చెబుతూ వుంటానే! నిర్మల, ఆవిడ తండ్రి!

నారాయణమూర్తి

మీకు జ్ఞాపకముందో లేదోనమ్మా! నరసింహారావు పంతులుగారు రాజమండ్రిలో వుండగా నేను తరుచు వస్తూవుండేవాణ్ణి! చాలా ఉదారుడు!

మహాలక్ష్మమ్మ

(కళ్ళుతుడుచుకుంటూ)ఎందుకుంటారు! అందరూ అంత మంచివారు లేరనేవారు!... అవును యిప్పుడు చెప్పాక జ్ఞాపకం వచ్చింది. అంతా ఖులాసాగా వున్నారా? అమ్మాయి చదువు కుంటోందా, యింకా?

నారాయణమూర్తి

(మధ్యమధ్య విశ్వాసరావు వంక చూస్తూ) లేదమ్మా! పోయినయేడే మన మనోహరరావుతో కూడా ఎఫ్.ఏ.కు కూర్చుంది. ఇక యింతటితో చదువాపుచేసి వివాహం మాట తలపెడదామని ఆలోచనగా వుంది.

మహాలక్ష్మమ్మ

హన్నా! అంతేలెండి! చదువుకుచదువూ వుండాలి! సాంప్రదాయానికి సాంప్రదాయమూ వుండాలి. దేనికదే!

(మనూ విశ్వాస్ ఒకరివంకవకరు చూసి నవ్వుకుంటారు)

నారాయణమూర్తి

మీ కేమోయ్! మీకు మా మాటలన్నీ నవ్వులాటగా వున్నాయి. నే సిద్ధను ఆడపిల్లలు పుట్టి వాళ్ళకు పెళ్లి చెయ్యాల్సివస్తే అప్పుడు తెలిసి వస్తుంది మీపని!

మనోహరరావు

నిర్మలలాంటి కూతుళ్ళు యెంతమంది పుట్టినా వే మీ ప్రమాదం లేదు. అయినా పెళ్ళి మనం చేసేదేమిటి?

నారాయణమూర్తి

మేమేమి పట్టిబలవంతాన చేయటంలేదోయ్ బాబూ! సెలక్షన్‌లో వాళ్ళక సంపూర్ణమైన స్వేచ్ఛనిచ్చే తక్కిన తతంగాలకు మేము పూనుకుంటున్నాము. మీ కారు తత్వం నాకు తెలుసు.

మనోహరరావు

ఇప్పుడు సెలక్షన్ ఐపోయిందంటారేమిటి కొంపదీసి?

నారాయణమూర్తి

ఆఁ! అయిపోబట్టే ఇల్లా వచ్చాను. అమ్మా! మీరు కూడా వినండి! అమ్మాయికి మన విశ్వాసరావుమీద ఉద్దేశ్యం ఉన్నది. అన్నివున్న యోగ్యుడిమీద అమ్మాయి బుద్ధి నిలిచినందుకు నేనెంతో సంతోషిస్తున్నాను.

అబ్బాయి వుద్దేశ్యంకూడా తేల్చుకుంటే— (విశ్వాస్ వంక చూస్తాడు.)

విశ్వాసరావు

మిస్ నిర్మల మనస్సు నామీద నిలవటానికి నాలో యేమీ యోగ్యత నాకు కనబడలేదు. అందుకు నన్ను నేను కంగ్రాచ్యులేట్ చేసుకోవలసి వుంటుంది.

మహాలక్ష్మమ్మ

(మనోహరరావువంక చూసి మెల్లిగా) ఏమంటున్నాడురా?

మనోహరరావు

(సరేనంటున్నాల్లే అన్నట్టుగా సౌంజ్ఞ చేస్తాడు)

నారాయణమూర్తి

అమ్మా! అబ్బాయికిగూడా అనుకూలంగానే వుంది. ఇక పెద్దవారు, మీ ఆజ్ఞే తరవాయి.

మహాలక్ష్మమ్మ

నాదేముంది, బాబూ! మనమంతా చూసి సంతోషించే వాళ్ళమే గాని, వేరేమీ కాదుగదా? అటూ యిటూ మీదే ననుకుని అంతా నిర్వహించండి!

నారాయణమూర్తి

ఎంతమాట! అటువంటి లోటేమీ రాదు. ఏమయితే

మట్టుకు పతులుగా రున్నట్లున్నతుందా? (లేచి) విశ్వాస రావ్! వెళ్లొస్తానోయ్! మనోహరరావ్! వెళ్తాను. అమ్మా! శెలవుపుచ్చుకుంటాను. శుభముహూర్తం అదీ ఆలోచించి ......

మహాలక్ష్మమ్మ

అల్లాగే! బంధుకోటి అంతా, ఎక్కడో దూరదేశాల్లో వుంది. ఎవరొస్తారో ఎవరు రారో తెలియదు. కానీయండి "శుభస్య శీఘ్రం" అని!

నారాయణమూర్తి

అల్లాగే! శెలవు! (అందరివంకా చూసి వెళ్ళిపోతాడు)

మహాలక్ష్మమ్మ

ఇవ్వాళ లేవంగానే యెడమ కన్నదిరింది. ఎన్నాళ్లో అయింది ఎడమకన్నదిరి! ...

మనోహరరావు

ఎడమ కన్నూ లేదు, కుడి కన్నూ లేదు. లేచి, పోయి వంట చేసుకో. పెళ్ళిమోజు మీద అన్నయ్యకు ఆకలి వేస్తున్నట్లు లేదు.

విశ్వాసరావు

ఊరుకోరా! నువ్వుగూడానా?

తెర

౬

మెడికల్ కాలేజి హాస్టల్ లో వేణుగది. వేణు, కృష్ణారావు చీట్లపేక ఆడుకుంటూ కూర్చుంటారు.

కృష్ణారావు

(ముక్క వేసి) చింపండు పడాలె యీదెబ్బతో! ఏం తమాషా అనుకుంటివా?

వేణుగోపాలం

పాతచింతపండుకు జీలకర్రకూడా కలుపు. పైత్యాయేమైనావుంటే విరుగుతుంది. ~~ఈమధ్య~~ విశ్వాస్ గాడూ మనూగాడూ కూడా కనబడడంలేదు కంటికి. వాళ్ళుంటే తెలిసొచ్చును నీ పని!

కృష్ణారావు

ఓ! విశ్వాస్, భలే జోరుగా ఆడతాడు. వానికేమి? చదువుకున్న పెండ్లాము! యిన్ష్యూరెన్సు కంపెనీ మానేజర్ అయినాడు. ఇంకా మనతో మాట్లాడడానికి యేమైనదని?

వేణుగోపాలం

మన తోటివాళ్ళందరు, చదువులై ఉద్యోగాలు చేస్తు

న్నారు. మనంయింకా యనాటమీలో పుల్లాసీచా అవు
తూనే వున్నాం.

(మనోహరరావు ప్రవేశిస్తాడు)

కృష్ణారావు

ఏంవోయ్ పండితుడూ! రా కూర్చో! ఏం లిటరేచర్ యేమయినా వుందా యీదినం? నీకేమి, ఫోర్త్రియం! అంతా ఖుషామత్! మాకేమి వుందివోయ్! పేకాట, సినిమా- అంతా లఫ్రూట్ వ్యవహారం!

మనోహరరావు

నీపనే బాగుంది. నిత్యశాంతి. నిశ్చింత!

వేణుగోపాలం

(మనూవంక ఓరగాచూస్తూ) అప్పుడే ఏంరోయ్! శాంతి చెడిపోయిందా యేమిటి?

మనోహరరావు

శాంతి చెడిపోయిందని కాదు. హాస్టలులో వుంటే చికూ చింతా వుండదు. సివిల్ స్టయిపెండియరీ అయితే అసలే లేదు. గవర్నమెంటు కూతుళ్ళులేని అల్లుళ్లు మీరు!

వేణుగోపాలం

నీకు హాస్టలు కన్నా యిల్లే బావుంటుంది గామట్రూ?

మనోహరరావు

ఇంటిదారి వేరు.

వేణుగోపాలం

అసలు మనసంగతే వేరు. (కన్నుగీటుతాడు.)

మనోహరరావు

ఏమిటి? వెధవ యాక్షనూ నువ్వూ!

వేణుగోపాలం

మొన్న సామర్థ్య నెక్కడో చూశారు, మీ వాన కెక్కడో మెడల్ వచ్చినట్లుందే?

మనోహరరావు

అవును. మ్యూజిక్ కాంపెటీషన్‌లో వచ్చింది.

వేణుగోపాలం

కాపరానికొచ్చి రెండేళ్ళయింది. ఇంకా కాంపెటీషన్ లేమిటిరా?

మనోహరరావు

కాపరానికి రావటానికీ, కాంపెటీషన్‌లకీ ఏమిటి సంబంధం? అయినా యేమిటిది? ఎప్పుడొచ్చినా వెధవ చర్చలూ నువ్వూ? నేను పోతున్నాను. (లేచి కృష్ణారావు నెత్తిన కొట్టి "పోతున్నా" నని తలవూపి వెళ్ళి పోతాడు.)

కృష్ణారావు

ఏమివోయ్! వాణ్ణి అల్లాఅని పంపించేశావు?

వేణుగోపాలం

(అల్లరిగా) అదీ, అంటేలే!

కృష్ణారావు

(ఆతురతగా) ఏమి? ఏమిసంగతి?

వేణుగోపాలం

అబ్బాయ్! ఎంత చదువుకున్న వాళ్ళయినా పెళ్ళయిం తరవాత కాస్త జాగ్రత్తగా వుండాలోయ్! వాడేమో క్యాంపుకుపోతే వీడూ ఆవిడా షికార్లూ సినీమాలూ కొడ్తూవుంటే యేం బాగుంటుంది? ఆ విశ్వాస్ గాడు ఇదేమీ గమనించడు!

కృష్ణారావు

సినిమాకూ షికార్లకూ పోతే యేం తప్పోయ్!

వేణుగోపాలం

నీకేం తెలుసోయ్! మా సంసార్లల్లో అది చాలా తప్పుసంగతి!

కృష్ణారావు

మీ సంసారాలు పోయి సముద్రములో పడమను! సినిమాకు పోతే యేం తప్పోయ్! అంతా మీాన్

మైండెడ్ నెస్! రేపు నీపెళ్ళి అవుతుంది. నువ్వు వూళ్ళో వుండకపోతే, మంచి సినిమా వస్తే నీ బ్రదర్, నీ వైఫ్ సినిమాకు పోతారు. అది తప్పా?

వేణుగోపాలం

శుద్ధతప్పు! వాళ్ళిద్దరికీ యేమీ లేకపోవచ్చు. లోకానికైనా ఝడవాలి!

కృష్ణారావు

లోకం, గీకం! అంతా క్రుకెడ్ మైన్ డెడ్ నెస్! నేను పోతున్నాను. ఛా! (వెళ్ళిపోతాడు.)

వేణుగోపాలం

ఏం హృదయ వైశాల్యత పెరిగిపోతోందయ్యా, లోకంలో!

తెర

౭

విశ్వాసరావు యిల్లు. ముందు గది. గదిమధ్య టీ బల్లమీద కెటిల్ కప్పులూ సిద్ధం. నిర్మల వీణదగ్గిర కూచుని పాడుతూ వుంటుంది.

నిర్మల

(గడియారంవంక చూసి) అయిదయింది! పావుగంట లో వస్తారు. (మళ్ళీ పాడుతూ వుంటుంది. విశ్వాసరావు వెనకనుంచి ప్రవేశిస్తాడు. సూటు. చంకలో హ్యాటు. నిర్మల గమనించకుండానే పాడుతూ వుంటుంది.)

విశ్వాసరావు

"నిర్మల మృదుగాన........"

నిర్మల

(వెనక్కుతిరిగి) అమ్మా దొంగతనం! ఎప్పుడో వచ్చి వెనకనుంచుని చూస్తున్నారా? (లేస్తుంది)

విశ్వాసరావు

చూట్టం లేదు, వింటున్నాను... వింటం లేదు, చూస్తున్నాను. అదీ యిదీ కాదు వింటూ చూస్తున్నాను.

నిర్మల

ఛాల్లెండి! చూస్తున్నారా, వింటున్నారా అని మిమ్మ

వ్వరూ క్రాసుపరీక్ష చేయడంలేదు! టీ తీసుకోండి. చాలాఅలిసి వచ్చినట్లున్నారు, పాపం!

విశ్వాసరావు

నీకేం? అల్లాగేవుంటుంది. యక్కంటు పుస్తకాల్లో లెఖలు చూడటం వీణ మెట్లు నొక్కుతూ కూర్చోటమనుకున్నావా యేం?... కాస్సేపుంటే మనూకూడా వస్తాడుగా! పాడుకుంటూ వుండు. మొఖం కడుక్కు వస్తాను. (లోపలికి పోతాడు)

నిర్మల

(కూర్చుని) తమ్ముడంటే యెంత అపేక్షో! (మళ్ళీపాడుతూ వుంటుంది. విశ్వాసరావు మెల్లిగా ప్రవేశించి కుర్చీలో కూర్చుని) నిర్మలా! నేనుపాడతాను గాని, నువ్వు వాయించేం?

నిర్మల

ఇదెప్పటి నుంచండోయ్? ... కానీండి మీా పాట కచ్చేరి!

విశ్వాసరావు

మరి నువ్వు నవ్వగూడదు. తెలుసా!

నిర్మల

ఛా! నవ్వనుగా! (చిరు నవ్వు)

విశ్వాసరావు

ఎలుగెత్తి పాడు నయ్యిందీవరాక్షి సౌం
దర్యపీయూష పానాధుడితడు!

నిర్మల

పాట పాడుతున్నారా? పద్యాలు చెబుతున్నారా?

విశ్వాసరావు

అదిగో! గానభంగం, ప్రేమభంగం చేయకూడదు. గానంకాని కవిత్వం కవిత్వంలేని గానం ఎక్కడా వుండవు.

నిర్మల

ఎందుకుండవు? గానమూ కవిత్వమూ కానివేవో, రోజూ మీరు తెచ్చే పత్రికలనిండా వెల్లి విరుస్తున్నయి.

విశ్వాసరావు

అదంతా భావకవిత్వం! ఇంచుమించు నాసంగీతం లాంటిదే! వాయించు! వీణాసముద్భూత శ్రావ్యమాధుర్య...

మనోహరరావు

ఇదెప్పటినుంచి రోయ్! భోజరాజు మొఖం చూస్తే కవిత్వం పుట్టేదిట వెనక! ...

విశ్వాసరావు

ఇప్పుడు వీరావదివమొఖం చూస్తే కవిత్వమూ, సంగీతమూ రెండు పుడుతున్నాయినాకు. నీకోసమే నిరీక్షిస్తు

న్నాము. టీ తీసుకుందాం రా.

మనోహరరావు

కాలేజీలో ఏదో లెక్చర్ వుండి కొద్దిగా ఆలస్యం అయింది.

(అని బల్లముందు కూర్చుంటాడు. నిర్మలవచ్చి టీ కప్పుల్లో పోసి పంచదార వేసింది. అందరూ తాగుతూ వుంటారు)

మనోహరరావు

(నిర్మలవంక చూసి) ఎప్పటిలాగే పంచదార ఎక్కువ వేశావు!

నిర్మల

అనుకుంటూనే వున్నాను. మీ అన్నయ్యకోసం చేసిన టీ నీవు తీసుకున్నావు. పోనీలే! తాగు. తీపి తిన్నకొద్దీ తియ్యబడతావు.

మనోహరరావు

బాగుంది! (కెటిల్లోనుంచి డికాక్షన్ పోసుకుంటాడు)

విశ్వాసరావు

అట్టే తియ్యబడితే చీమలు పీక్కుతింటయి.

నిర్మల

మీ తమ్ముడికి యేమీ ఫర్వాలేదులెండి! అంతగా

చీమలుపడితే దులిపి జాగ్రత్త చేస్తాను. అయిందా తాగ
టం? యింకాస్త పొయ్యనా?

విశ్వాసరావు

అఖ్ఖర్లేదు. థ్యాన్క్సు.

నిర్మల

(మనోహరరావువంక చూసి) నీకు?

మనోహరరావు

పంచదార దాసుణ్ణి కదూ? నా మామూలు నాకు
కావలసిందే. (కప్పుపడతాడు. నిర్మల పోస్తుంది)

విశ్వాసరావు

నీ వాలకం చూస్తే దేవతలకు అమృతం పోసే
మోహినీమూర్తి జ్ఞాపకం వస్తోంది!

నిర్మల

అప్పుడే టీనిషా యెక్కుతోందా? ఆ మోహినికోసం
దేవతలూ, రాక్షసులూ కొట్టుకున్నారు. ఈ మోహిని
కోసం కొట్టుకుండే వాళ్లెవళ్లూ లేరు. ఇల్లాంటి వుపమా
నాలు తీసుకురాకండి, యికముందు.

విశ్వాసరావు

పాకం ముదురుతోందిగాని... టీ తాగటం అయితే
కొత్తగారాసిన గీతాలుయేవన్నా పాడరా మనూ!

మనోహరరావు

కొత్తగా రాసినవి యేమీ లేవుగాని... (నిర్మలవంక చూస్తాడు)

విశ్వాసరావు

నువ్వు పాడాలిట వాడికి! కానియ్యి మరి!

నిర్మల

("ఇంతపరాకా" అనే త్యాగరాయ కృతి పాడుతుంది.)

మహాలక్షుమ్మ

(వచ్చి మురిగ్గువంక చూసి) ఎప్పుడూ సంగీతమేనా, లేచి వాళ్ళకి నీళ్ళూ అదీ తోడటం యేమయినా వుందా?

విశ్వాసరావు

అప్పుడే పొద్దుగూకిందటమ్మా?

మహాలక్షుమ్మ

నీకేం వేళాపాళా తెలుస్తోందా? (నిర్మలను చూసి) రావేమే?

నిర్మల

వస్తున్నాను. (లేస్తుంది)

తెర

౮

లేడీస్ హాస్టల్. హాస్టలుముందర చెట్టు క్రింద రెండుకుర్చీలు. ఒక కుర్చీమీద శారద కూర్చునివుంటుంది. తలంటి పోసుకున్న తరవాత వదులుగా జడవేసుకుంది. అందులో జారిపోయే మల్లెపూలచెండు. ఆ ప్రక్కగానే వేరేకుర్చీమీద మనూ కూర్చుని వుంటాడు. సూటు వేసుకుని వుంటాడు. సాయంత్రం.

శారద

ఎన్నడూలేనిది యీమధ్య యింతతొందరగా దయ చేస్తున్నారెందుకో? (అల్లరిగా చిన్ననవ్వు)

మనోహరరావు

అదేనాకూ పట్టుకున్న సందేహం! ఎప్పుడు విజిటర్స టైం వస్తుందా అని నిమిషాలు లెక్కపెట్టుకుంటూ కూచుండేటట్లు చేసే యీ మహాశక్తి పేరేమిటో!

శారద

ఎంత మధురమయిన సందేహం? ఎంత తెలిసీ తెలియని సంగతి?

మనోహరరావు

ఈసందేహం మధురమైంది కావచ్చును. తెలిసీ తెలియనిది మాత్రం కాదు. పూర్తిగా తెలియనిదే!

శారద

ఊహూఁ!

మనోహరరావు

తమ రంత పరిహాసపూర్వకంగా నవ్వక్కర లేదు! ఈ ఆకర్షణస్వభావ మేమిటా అని అనేకసార్లు ఆలోచించాను. ఇది యినపముక్కకీ అయస్కాంతానికీ వున్న సంబంధం అంటే అది అల్లా కాదని తోచింది. ఆ ఆకర్షణ ప్రతి యినపముక్కకీ సూదంటురాయికీ సహజమైంది. ఇక్కడ అల్లా కాదు. ఇంకో సూదంటురాయి నన్నింతగా ఆకర్షించ లేదు.

శారద

ఎంతో కొంత ఆకర్షిస్తుందన్నమాట!

మనోహరరావు

అదుగో! అదే ఆడజాతి కుళ్ళు! ప్రపంచంలో ప్రతి వస్తువూ ప్రతి యితర వస్తువునూ ఆకర్షిస్తుంది. కాని ఒక చోట ఆ ఆకర్షణ అత్యధికమై ఆ వస్తు వక్కడ కట్టుబడి పోతుంది. అన్ని భౌతిక పదార్థాలతో పాటు మనుష్యులూ న్యూటన్ పండితుడి సిద్ధాంతాన్ని అనువర్తించి తీరతారు.

శారద

అయితే ఆ ఆకర్షణలాగే యిదీ దూరం జాస్తి ఐతే

పోయినకొద్దీ బలహీనంగా అయిపోతుందన్నమాట!

మనోహరరావు

చాలా చిక్కు ప్రశ్న!... తగ్గిపోతుందనే అనాలి!

శారద

నేను ఒప్పుకోను. అదే నిర్జీవ వస్తువులకీ మనకీ వున్న భేదం. జీవకోటిలో పరిణతి పొందిన మానవులు యీ ధర్మాల్ని అతిక్రమిస్తారు. వారు దూరస్థులయినకొద్దీ ఈ ఆకర్షణ అధికమౌతుంది.

మనోహరరావు

కాదు. శారదా! మానవులందరూ దేవతలయితే నేను చెప్పలేను కాని మానవులు మానవులుగా వున్నంత వరకు యీ ప్రకృతిధర్మం బలవత్తరంగానే వుంటుంది.

శారద

నువ్వు చెప్పినట్లు సాధారణ మానవులు యీ ధర్మానికి లోబడవచ్చును. కాని దీన్ని అధిగమించే వాళ్ళు కూడా లేకపోలేరు.

మనోహరరావు

కావచ్చును. కాని వాళ్ళు మామూలు మనుష్యులు కారు. ఇంతెందుకు? మన యిద్దరి ఉదాహరణమే తీసుకుందాం. దూరస్థులమై వున్నన్నాళ్ళూ మనకే ఆకర్షణా

లేను. కాని కలిసి చదువుకోటం కలిగించిన మహావకాశ ములవల్ల మనకీ దివ్యాకర్షణ యేర్పడింది. కాన్నెప్పు నేను చచ్చిపోయినా నని అనుకో! నాలుగయి దేళ్ళు గడిచిపోయిందని అనుకో! అప్పుడు నా సంగతే తల పెట్టవు!...

శారద

అబ్బ! వెధవచర్చ! అన్నీ అపశకునాలు! నా ప్రాణా ధికమైన యీ మధుర వస్తువుకు నాశనం లేదు. ఈ పవిత్రా కర్షణ కంతకన్నా నాశనం లేదు. సంవత్సరాలుగా ఒకళ్ళ నొకళ్ళు అర్థంచేసుకుని ఏర్పరచుకున్న అనురాగ బంధం ఎప్పటికీ తెగిపోదు. నేను ప్రమాణంచేసి చెప్పగలను.

మనోహరరావు

శారదా! నీ మాటల్లో నాకు విశ్వాసము లేదని చెప్పలేను గాని, నువ్విల్లా ఉండిపోగలిగితే నువ్వు దివ్య స్త్రీవనే చెప్పాలి. నీ దివ్యత్వప్రదర్శనానికి అవకాశం కలి గించటంకోసమై నేను నశించిపోతే, అది ఎంత సంతోష కర మయిన సంగతి!

శారద

అబ్బ! ఏమిటీ? యెప్పుడూ చచ్చిపోతానని గోల! నీ దివ్యత్వప్రదర్శనం కోసమై నేను చచ్చిపోతే?——

మనోహరరావు

నాకంతనివ్వత్వా ఉందో లేదో నేను చెప్పలేను... ఊహాలకందని యీ చర్చతో నాబుద్ధి మొక్కపోయింది.

శారద

ఆ మొక్కపోయిన బుద్ధికి నేను పదును పెడతాను, మళ్ళీ చాపుసంగతి యెత్తకండి!

మనోహరరావు

నీకంత కష్టంగావుంటే యెత్తనులే పోనీ!

శారద

అయితేవుండు. (లోపలికిపోయి, ఒకచేత్తో టీకప్పు సాసరూ, యింకో చేత్తో ఒక కమలాపండూ పట్టుకు ప్రవేశిస్తుంది) కాస్త టీ తాగు, మెదడుకు పదునెక్కుతుంది.

మనోహరరావు

నేనిక్కడ టీ తాగుతూకూ మంటే తోటిస్తూ పెంట్సు ఏమనుకుంటారు?

శారద

ఏమయినా అనుకుంటానికి వాళ్లెవరు? ఇద్దరువ్యక్తులు ఒకళ్ళకొకళ్ళు లోకమైపోతే యింకా యీ లోకానికి యెందుకు భయపడాలి?

మనోహరరావు

టీ తాగకుండానే నిషా యెక్కుతోంది నీ అపూర్వ ఉపన్యాసంతో. (టీ తాగుతూ వుంటాడు.)

శారద

(కమలా ఒలిచి ఒక తొన తీసి) నోరు తెరు!

మనోహరరావు

(నోరు తెరిస్తే శారద తొన అతనినోట్లో పడవేస్తుంది) చిన్నపిల్లడినోట్లో గుజ్జెనగూళ్ళు పెట్టే తల్లిలాగున్నావు.

శారద

(చిరునవ్వు నవ్వి) ప్రేమ లన్నింటిలోను ఉత్కృష్ట మయిన నాప్రేమలో యీ మాతృప్రేమ ఒక భాగం.

మనోహరరావు

ఈ కమలాపండులో, నువ్వు నానోట్లో పడవేసిన యీ తొన ఒక భాగం అయినట్లు!

శారద

ఉపమానాలకి కాళిదాసు! ... అవును! ప్రేమ ఒక కమలాఫలంవంటిది. అనేకరకాల ప్రేమలు అనేకతొనలు. వివాహచర్మ పరిరక్షితమైన జీవితమే సంసార ఫలం!

మనోహరరావు

ఈ వివాహచర్మ విచ్ఛేదం చేస్తేనే గాని నిజమయిన

ప్రేమఫలం రుచితెలిసును. ఆర్థికంగా స్వతంత్రులు కాని వారికే యీసంబంధంతో అవసరం! అంతే!

శారద

భార్యాభర్తల సంబంధం కేవలం ఆర్థికం మాత్రమే కాదు. ముందుముందు కలిగే సంతానానికి పితృత్వాన్ని ఆరోపించే మహాసంస్థ వివాహం.

మనోహరరావు

ఏమిా, యీ పితృత్వాన్ని ఆరోపించకపోతే నేం? రామన్‌లాంటి శాస్త్రజ్ఞుడు, రాధాకృష్ణన్‌లాంటి పండితుడు దీనివల్లనే గొప్పవాళ్ళయినారా నాకు తెలియక అడుగుతాను?

శారద

నువ్వు చెప్పిందంతా నిజంకావచ్చును. కాని యీ మొగవాళ్ళు బహుశాంతా సక్తులు. వాళ్ళ కీమాత్రం సంకెళ్ళు వెయ్యకపోతే, వాళ్ళు తమ కుటుంబాల విషయంలో తమ విధిని మరచిపోతారు. మామూలు మనుష్యుల కీస్వేచ్ఛ పనికిరాదు.

మనోహరరావు

మామూలు మనుష్యుల్లో యీచర్చ రానే రాదు. వాళ్ళలోనైనా వివాహబంధం స్త్రీని కాపాడటం లేదు.

ఆర్థికంగా స్వతంత్రు లయినవారు యిప్పటికే భారత దేశంలో అనేకులున్నారు. వారిలో బుద్ధిమంతులు పరస్పరప్రేమలో విశ్వాసం వుంచుకుని, వివాహబంధనం లేని స్వేచ్ఛాజీవనం ఎందుకు చేయకూడదు?

శారద

చేయవచ్చును. కాని అంత నీతి నిర్మలత వుంటుందా మానవులకి?

మనోహరరావు

ఎందుకు వుండను? ఇందాక నేగా "సంవత్సరాలుగా ఒకళ్ళ నొకళ్ళు అర్థంచేసుకుని ఏర్పరచుకున్న పవిత్రసంబంధం వరించ" దని చెప్పేవు నువ్వు. మన ఇద్దరం స్వతంత్రులం. పరస్పరం అర్థంచేసుకుని ప్రేమ బంధంతో కట్టుబడి పోయినాము. కోర్సు పూర్తి అయిన తరవాత కేవల ప్రేమబద్ధులైన సహజీవులమై శంకాపంకిలమైన యీ సంఘానికి యెందుకు మార్గదర్శులం కాగూడదు?

శారద

(నేల చూస్తూ ఆలోచిస్తూవుంటుంది)

మనోహరరావు

శారదా! ఇది నా మీద నీకున్న అనురాగానికి అగ్నిపరీక్ష! ఈ ప్రేమభవన నిర్మాణంలో నాకు సహాయ

పడలేవూ? నేను త్రికరణశుద్ధిగా నీ విషయంలో ఎప్పుడూ అపరాధం చెయ్యనని ప్రమాణంచేసి చెబుతున్నాను.

శారద

మనూ! నాప్రేమకు నీ ప్రమాణాలతో నిమిత్తంలేదు. వివాహపాకిలంగాని నవజీవన స్వర్గసృష్టిలో నీకు నేను సాయపడతాను. అవసరమయితే ఆ మహోద్యమంలో నశించిపోతాను. ......

మనోహరరావు

శారదా! నేనిప్పుడు ప్రపంచంలో వున్న అదృష్టవంతు లందరిలోకీ అదృష్టవంతుణ్ణి! ప్రేమసామ్రాజ్యానికి కిరీటం లేని మహారాజును! (గడియారంవంక చూసి) టయిం అయింది. వెళ్తాను.

శారద

(ప్రేమ వెల్లగక్కే కళ్ళతో) అప్పుడే టైం ఐందా?

మనోహరరావు

ఆఁ! కాలం మనకోసం ఆగుతుందా? గుడ్ నైట్.

(వెళ్ళిపోతాడు. శారద అతనివంకేచూస్తూ నిలబడుతుంది)

తెర

౬

వేణుగది. వేణు కూనిరాగాలుతీస్తూ దుస్తులు వేసుకొంటూ వుంటాడు. మనోహరరావు ప్రవేశిస్తాడు.

మనోహరరావు

దేనికిరా ముస్తాబవుతున్నావు?

వేణుగోపాలం

(తిరిగి) సరిగ్గా వేళకొచ్చావురా! కూర్చో చెబుతా.

మనోహరరావు

(కూర్చుని) ఊఁ!

వేణుగోపాలం

ఇవ్వాళనించీ స్టార్‌లో న్యూథియేటర్సువాళ్ళ ప్రెసిడెంటు మొదలురా! ఇవ్వాళ హాలంతా భలే ఖుషీగా వుంటుంది. నీకు ముస్తాబుతో పట్టింపులేదుగా, పోదాం రా!

మనోహరరావు

సినిమాకు పోవడం సినిమా చూడటానికా? హాల్లో వాళ్ళని చూడటానికా? కథ యేమిటి?

వేణుగోపాలం

నాకంత బాగా తెలియదు. బొమ్మలు చూస్తే, ఒక మొగవాడి వెంట యిద్దరు ఆడవాళ్ళు పడ్డారని తేలింది.

చాలా బాగుంటుందని చెప్పుకుంటున్నారు అందరూ!

మనోహరరావు

ఒక మొగవాడివెంట ఇద్దరు ఆడవాళ్లుపడ్డా ఒక ఆడదానివెంట యిద్దరు మొగనాళ్ళుపడ్డా కథ యెప్పుడూ బాగానే వుంటుంది.

వేణుగోపాలం

ఏమోబాబూ! అనుభవమిస్మాంద కథలు రాసే మహానుభావుడివి, నీకే తెలియాలి. మాబోటివాళ్ళకేం తెలుస్తుంది!

మనోహరరావు

(పరధ్యాన్నంగా వుంటాడు.)

వేణుగోపాలం

అదేమిట్రా! అల్లా డిగాలుపడి వున్నావు?

మనోహరరావు

అన్నయ్యకి జ్వరం వస్తే హాస్పిటల్‌లో చేర్పించాను. ఇవ్వాళ పొక్కులు కనబడితే ఇన్ఫెక్షస్ డిసీజస్ హాస్పిటల్ కు ట్రాన్స్ఫర్ చేశారు. నువ్వేమో ఉచ్చమూ నీచమూ తెలియకుండా మాట్లాడుతున్నావు.

వేణుగోపాలం

అయాం సారీ! నాకు తెలియనే తెలియదు. స్మాల్

పాకేస్నగా? తగ్గిపోతుందిలే! ప్రన్నమాటంటే వులు కెక్కు-వట! వాడూళ్ళో లేకపోతే సినిమాలకీ షికార్లకీ పోవచ్చు. వాడింట్లో లేకపోతే సంగీతాలు సాహిత్యాలు మొదలెట్టొచ్చు. ఎవడయినా యేమయినా అంటే పోడు చుకువస్తుంది. కలియుగంరా 'బాబూ!

మనోహరరావు

వేణూ! నీకు అనేకమాట్లు చెప్పేను. నిర్మల నాకు సోదరిలాంటిది. నువ్విల్లా అపోహ చేస్తే నాకు చాలా కష్టం తోస్తుంది. వేళాకోళాల కయినా వేళాపాళా వుండాలి.

వేణుగోపాలం

ఆపరా యీపాటికి! ఈ కాలంలో సోదరీ సోదరుల కేం తక్కువగాని నిజం చెప్పరా! వాడు మూలబడటం నీకు సంతోషం అవునా కాదా?

మనోహరరావు

వేణూ! నువ్వు పశువ్వి! నీతో వాదించి యేంలాభం? అన్నయ్య నిన్నోమాటు రమ్మన్నాడు. ఆ సంగతి చెప్ప డానికి వచ్చాను. ఎవరేమనుకున్నా నా ఆత్మ పవిత్ర మయినంత వరకు ......

వేణుగోపాలం

ఆ విశ్వాస్‌గాడు వెధవల్లే చూస్తూ వూరుకున్నంత వరకూ ......

మనోహరరావు

నీతో వాదించ దలుచుకోలేదు. పోతున్నాను.

(వెళ్ళిపోతాడు)

వేణుగోపాలం

మొఖానపెట్టి అడిగితే యెవడికైనా యిదే యేడుపు. తెలివిఅంటే దానిదీ తెలివి! ఎవతెనయినా నమ్మొచ్చును గాని యింగ్లీషుచదువుకున్న ఆడదాన్ని మాత్రం నమ్మ గూడదురా బాబూ!

(క్రాపు మళ్ళీదువ్వుకుని అద్దంలో చూసుకుని బయటికి పోతాడు)

తెర

౧౦

ఇన్ఫెక్షస్ డిసీజస్ హాస్పిటల్. విశ్వాసరావు మంచంమీద జేరగిలబడి కూచుని వుంటాడు. మొగంనిండా మశూచికం పోత. మొగంతప్ప శరీరంఅంతా దుప్పటి కప్పివుంటుంది. మంచంపక్కగా ఒక ష్యెల్ఫ్, దానిమీద ఒక ఫీడింగ్ కప్పు. లోషన్.

విశ్వాసరావు

భగవాన్! ఎంత నికృష్టరోగం తెచ్చిపెట్టేవు! అబ్బా! సిష్టర్! సిష్టర్!

నర్సు

(ప్రవేశించి) ఏం కావాలి?

విశ్వాసరావు

కాస్త పళ్ళరసం ......దాహం వేస్తోంది.

నర్సు

(ఫీడింగ్ కప్పుతో అతనికికాస్త పళ్ళరసం యిచ్చి కప్ ష్యెల్ఫ్‌మీద పెట్టి) ఆట్టే తాగబోకండి! మధ్యాహ్నం ఫీడ్‌కు వేళయింది.

(లోపలనుంచి "సిష్టర్! సిష్టర్!")

నర్సు

ఆ వార్డులో ఎవరో పిలుస్తున్నారు. వస్తా. (వెళ్ళును)

(నిర్మల మనోహరరావు ప్రవేశిస్తారు. మనోహరరావు మూలవున్న స్టూల్ తెచ్చి మంచంపక్కగా వేసి)

కూర్చో వదినా!

నిర్మల.

(కూర్చుని విశ్వాసరావు మొగ వంక చూస్తూ) ఎల్లా వుంది, యివ్వాళ?

విశ్వాసరావు

చాలా ఆవేదనగా వుంది. విపరీతమయిన దాహం. అమ్మ రాలేదేం?

మనోహరరావు

(దుప్పటి యెత్తిచూసి) పొక్కులు మాడ మొదలు పెట్టినయి. ఇక ఫరవాలేదు. (లోషన్‌లో చేయి కడుక్కుని) అన్నయ్యా! యిప్పుడే వార్డులోకి వెళ్ళివస్తాను.

(వెళ్ళిపోతాడు)

నిర్మల

ఆవిడ వూరికే గుండెలు చెదిరి పోతున్నారు. యీ స్థితిలో మిమ్మల్ని చూసినకొద్దీ ఆవిడ యింకా మతిచెడి పోతుంది. అందుకని తీసుకురాలేదు.

విశ్వాసరావు

ఈ స్థితి అంటున్నావు. నేనంత గుండెలు పగిలిపోయే

లాగా వున్నానా? ... టీకాలు వేయించుకోని ఫలితం అనుభవిస్తున్నాను. నిర్మలా! నేను మళ్ళీ బయటకు వస్తానా?... (దుఃఖం)

నిర్మల

ఇదిగో! మీ అమ్మకూ మీకూ యేమిటి భేదం? ఇదేనా యింతచదువు చదివినందుకు ఫలితం? నేను తడవ తడవకీ ముట్టుకోగూడదు మిమ్మల్ని! అబ్బ! మనూ!

మనోహరరావు

(ప్రవేశించి) ఏమిటన్నయ్యా! అది? చదువుకున్నది గనక సరిపోయిందిగాని, ఇంకొకర్తెవర్తయినా అయితే గుండెలు చెదరగొట్టి చంపేసేటట్టున్నావే! ఛీ! వూరుకో!

విశ్వాసరావు

ఏం చెయ్యను? ఎంత ధైర్యంగా వున్నా, గుండెల్లో నించి దుఃఖం అల్లా ఉబికిపోతోంది. అందరూ అసహ్య పడేట్లుగా వికృతరూపి నైపోతాను గామల్ను!

నిర్మల

వికృత రూపులూ కారు, గికృత రూపులూ కారు. వూర్కే పిచ్చిపిచ్చి అపోహలు పెట్టుకోకండి.

విశ్వాసరావు

అపోహ లేమిటి? నిర్మలా! నేను కురూపి నయిపోతే

అమ్మచూసి నిబ్బరంగా వుంటుందా? నువ్వు వెనకటిలాగే ప్రేమిస్తావా?

నిర్మల

అబ్బ! ఎందుకొచ్చిన ఆవేదన యిది? ఇల్లా మాట్లాడితే నేను మళ్ళీ మీదగ్గిరకు రాను మరి!

మనోహరరావు

అన్నయ్యా! నువ్విల్లా ఆవేదనపడితే, మళ్ళీ టెంపరేచర్ రైజ్ అవుతుంది. వదినా! నువ్విక్కడ ఆట్టేసేపు వుండకూడదు. పోదాం రా!

నిర్మల

(లేచి) వెళ్తాను. ధైర్యంగా వుండండి! (గేటుదాకా వెళ్ళి) వెళ్తాను. (అని వెళ్ళిపోతుంది)

మనోహరరావు

(మంచందగ్గిరకు వెళ్ళి) అన్నయ్యా! నువ్వు శాంతంగా వుండకపోతే చాలాకష్టం!

విశ్వాసరావు

శాంతంగానా? చెదలు తిన్నట్టు మొఖం నేనూ! శాంతంగా వుంటానా? అయ్యో!

మనోహరరావు

ఛీ! నేను వెళ్తున్నాను. (వెళ్ళిపోతాడు)

విశ్వాసరావు

నా ఆవేదన, నా బాధ— వీళ్ళకేం తెలుస్తుంది? అబ్బా! సిష్టర్! సిష్టర్!

నర్సు

(ప్రవేశించి పళ్ళరసం యిచ్చి)ఎవరా వచ్చినవారు?

విశ్వాసరావు

నీకు తెలియదూ? నా భార్యా, నా తమ్ముడూను!

నర్సు

ఉహూఁ! మీది చాలా నాగరికతచెందిన కుటుంబం అనుకుంటాను.

విశ్వాసరావు

ఏం?

నర్సు

ఏం లేదు. వాళ్ళిద్దరూ చాలా ఫ్రీగా స్నేహితుల్లాగా వెళ్తున్నారు. అందు కడిగాను.

విశ్వాసరావు

వాళ్ళిద్దరూ ఒకప్పుడు కలిసి చదువుకున్నారు.

నర్సు

ఓహో!... అతను మెడికల్ స్టూడెంటుకు మల్లే ఉన్నాడే!

విశ్వాసరావు

అవును. ఫైనల్ యం.బి చదువుతున్నాను. నీ కెలా తెలుసును?

నర్సు

పోయిన టరం ఇక్కడికి డ్యూటీకి వచ్చేనాడు. మీ యింట్లో మీ ముగ్గురేనా యింకెవరయినా వున్నారా?

విశ్వాసరావు

మా అమ్మగారు వుంది. ఎందుకూ, యీ వివరాలన్నీ అడుగుతున్నావు?

నర్సు

ఏమీ లేదు. వూరికేనే! క్షమించండి! వెళ్తున్నాను. (వెళ్ళిపోతుంది)

విశ్వాసరావు

సిష్టర్ ఏదో తమాషాగా మాట్లాడింది. ఎరగనివాళ్ళు నిర్మలా మనూ భార్యా భర్తలనుకుంటారు. న్యాయం కూడా అంతే! వాళ్ళిద్దరూ, మొదటినుంచీ స్నేహితులు. నేను మధ్య వచ్చినవాణ్ణి!...

అందరూ ... ఏమో! మానవులు! అమ్మ!

(పక్కకుతిరిగి పడుకుంటాడు)

తెర

౧౧

తండియార్పేట సముద్ర తీరం. సాయంత్రం. నిర్మల, మనోహర రావు ప్రవేశిస్తారు.

నిర్మల

మనూ! ఇక మీ అన్నయ్యకేమీ ఫర్వాలేదన్న మాటేగా! అందం ఆకారం మాట యెట్లావున్నా ప్రాణ మోహం లేకుండావుంటే!

మనోహరరావు

నీకేం పిచ్చాయేం? రోగం వెనకబట్టేక కూడా ఏమిటి భయం?

నిర్మల

పోనీ! ... అబ్బ! ఎంత నిరాడంబరంగా వుంది, ఈ సముద్రతీరం! కృత్రిమత్వంతో నిండివుండే మెరీనాకంటే యిదే వెయ్యిరెట్లు సంతోషప్రదంగా వుంది!

మనోహరరావు

నిరాభరణ సుందరమయిన దేదయినా సంతోష ప్రదంగానే వుంటుంది!

నిర్మల

మనూ! నీ నిరాభరణ సుందరమన్న మాటలో, ఏదో మనుష్యార్థం ధ్వనిస్తోంది. నిన్ను అంతగా లోగొన్న ఆ వస్తువు ఈ సముద్రమేనా? ఇంకా యేమయినా వుందా?

మనోహరరావు

(నవ్వుతూ) ఒక్క సముద్రమే ఎందుకు కావాలి? నిరాభరణ సుందరములయిన వన్నీ నన్నాకర్షిస్తూనే వుంటయి!

నిర్మల

ఓహో!...... అటు చూడూ! ఆ కెరటం ఒడ్డుకు కొట్టుకుని విరిగినప్పుడు ఆ నురుగు లెంత మనోహరంగా ఉన్నయ్యో!

మనోహరరావు

అవును! సర్వాంగసుందరి అయిన చామనచాయ పిల్ల విప్పారి నవ్వినప్పుడు ఆవిడ దంతకాంతిలాగా మనోహరంగా ఉన్నయి!

నిర్మల

(మనూవంక నిశ్చలంగాచూసి) అమ్మో! దొంగ బైట పడ్డాడు. ఎప్పటినుంచి మనూ! యీ వ్యవహారం?

మనోహరరావు

ఏ వ్యవహారం?

నిర్మల

ఏ వ్యవహారమూ? శారద వ్యవహారం!

మనోహరరావు

ఇదేం గొడవ? ఒక్కమాటుగా సముద్రపు నురుగుల మీదనుంచి శారదమీదకు పరుగెత్తింది నీమనస్సు?

నిర్మల

అట్లాగే పరుగెత్తుతుంది మరి! సముద్రపు నురుగుల మీదనుంచి ఒక్కమాటుగా, చామనచాయ పిల్ల దంత ద్యుతిమీదకు మన మనస్సు పరిగెత్తినట్లే! చెప్పవ్? శారద ఒప్పుకుందా?

మనోహరరావు

అనవసరంగా అల్లరిచెయ్యకు!

నిర్మల

అల్లరి చెయ్యనూ? పెళ్ళి చేసుకోను; లోకం అంతా మరమ్మత్తు చేస్తాను; అని కోతలు కోసేవాడివే! ఇల్లా వెన్న కరిగినట్లు కరిగి వూరుకున్నావేం?

మనోహరరావు

వేడి తగులుతూవుంటే వెన్న కరగకేం జేస్తుంది మరి!

నిర్మల

వేడి తగులుతోందన్నమాట! ఐతే శారద వేడి నీకు

తగిలిందా? నీ వేడి శారదకు తగిలిందా?

మనోహరరావు

ఇల్లాంటి వ్యవహారాల్లో ముందు వెనకలు నిర్ణయించడం కష్టం.

నిర్మల

దొంగ శారద! మొన్న వచ్చినప్పుడు కూడా నాతో చెప్పనేనా లేదు!... పోనీలే! నాకో తోడికోడలు వస్తోందండోయ్! అని మీ అన్నయ్యతో చెప్పేస్తాను. అయితే మహా! శారద నీకన్నా రెండేళ్ళు పెద్దదేమో!

మనోహరరావు

అయితే యేం? షేక్స్పియరు మహాకవి తనకన్నా ఆరేళ్ళు పెద్ద దాన్ని చేసుకున్నాడు. సహజంగా అల్ప మేధస్కులయిన ఆడవాళ్ళు అనేక అనుభవాలతో పరిణతి పొందిన మొగవాళ్ళ నిగూఢ ప్రకృతిని అర్థం చేసుకోవాలంటే వాళ్ళకన్నా కొద్దిగా పెద్దవాళ్ళూ వాళ్ళంత చదువుకున్నవాళ్ళూ అయివుండాలి.

నిర్మల

ఇవ్వెక్కడి విరుద్ధ భావాలోయ్, బాబూ! అయితే నీ ఉద్దేశ్య[illegible] మొగవాళ్ళకన్నా ఆడవాళ్ళు తెలివి తక్కువవాళ్ళనా?

మనోహరరావు

తెలివితక్కువ వాళ్ళని కాను. వాళ్ళ బుద్ధి, [illegible] కన్నా కొంచెం ఆలస్యంగా వికసిస్తుందని! ఎందుకంటే, మనసంఘంలో, బుద్ధి వికాసానికి మొగవాళ్ళకున్న [illegible]వకాశాలు ఆడవాళ్ళకుండవు. వాళ్ళ తెలివితేటలుగూడా మొగవాళ్ళ తెలివితేటలకన్నా కొంచెం తక్కువని శాస్త్రజ్ఞు లందరూ నిర్ణయించారు. ... ...

(ఒక కుర్రవాడు హిందూపత్రిక తెచ్చి యిస్తాడు.)

... భార్య అంటే, సాంఘిక మానసిక సాంసారికవ్యవహారాల్లో భాగస్వామిని అన్నమాట. ఆధునిక వివాహ జీవితంలో తక్కినవాటికన్నా మానసికసాహచర్యమే చాలా ముఖ్యమైనది. అందుచే వరుడికన్నా వధువు చిన్నగా వుండాలన్న పాత పద్ధతి, యిక ముందు చాలా అనర్థహేతువు.

నిర్మల

ఇంతేనా, యింకేమయినా వున్నయ్యా?

మనోహరరావు

ఇవన్నీ నీకు నేను నచ్చచెప్పలేను. వేళాకోళానికీ చెప్పలేను. పూర్వకాలంలో పురుష[illegible]స్త్రీలు తాముకు లోబడి ఉండాలనుకున్నారు. తమకన్నా [illegible]లు,

తెలిసితక్కువవాళ్ళు అయితేనేకాని తమకు లోబడి వుం డరు. అందుకు భార్య భర్తకన్న చిన్నదై వుండాలని శాసించాడు. ఈకాలంలో పురుషులు, తమ భార్యలు తమతో అన్ని విధాలా సమానులై వుండా లనుకుంటు న్నారు. అందుచేత ఆ పాత ఆచారం నశించిపోవాలి!

నిర్మల

నువ్వు చెప్పినమాట నిజమే! కాని తమకన్నా పెద్ద వాళ్ళతో సంబంధం ఆయుక్షీణం అంటారే మనవాళ్ళు?

మనోహరరావు

ఆమాట కేవలం నిరాధారమయింది. అదే నిజమయితే ఆవిధంగా సంసారయాత్ర సాగిస్తున్న జంతుజాతులన్నీ యీపాటికి నశించిపోయేవే! అవి నాశనం కాలేదు సరి కదా, ఆనాటి కానాటు పరిణతి పొందుతున్నవి.

మానసిక సంబంధాలు ప్రధానములు అనుకుండే నాగరికులందరూ, నా యీ సిద్ధాంతం అవలంబించితీరాలి. అంటే అమ్మమ్మల్ని చేసుకోమనికాదు. తనంత చదువు కున్నదాన్ని తనకన్నా కొంచెం పెద్దదాన్ని చేసుకోమని నా వుద్దేశ్యం.

నిర్మల

ఈ సమర్థనఅంతా నువ్వు నీకన్న పెద్దదాన్ని ప్రేమిం

చటంవల్లనేగా?

మనోహరరావు

పొరపాటు! నన్నర్థం చేసుకున్నదిగాని నన్నాకర్షించను. శారద నన్నాకర్షించటానికీ, నన్నర్థం చేసుకోటానికీ, ఆవిడ నాతో చనువుతూ వుండటం, నాకన్నా కొంచెం పెద్దదికావటం కారణాలు!

నిర్మల

చిన్నదో, పెద్దదో నువ్వొ ఒక యింటివాడి వవుతున్నావు. ఇవ్వాళేదో గొడవలో పడ్డాం ... చీకటి పడుతోంది. ఇంటికి పోదాం పద!

మనోహరరావు

ఇదంతా గొడవనుకోబట్టే యీ సంఘానికి యిన్ని అనర్థకాలు చుట్టుకుంటున్నయి. స్త్రీ పురుషుల ఆంతరంగిక జీవితానికి జీవగఱ్ఱలయిన యీ విషయాలను తెలుసుకో లేకపోబట్టే అనేక కుటుంబాలు వైమనస్యాలో మునిగి తేలుతున్నయి!

నిర్మల

నువ్వు డాక్టరువైన తరవాత యివన్నీ పేపర్లల్లో రాసి సంఘాన్నంతా తారుమారు చేసెయ్యి!

మనోహరరావు

తప్పకుండా! బ్రతికేవుంటే ప్రపంచం అంతటికీ యీ విషయాలు చాటి తీరతాను.

నిర్మల

పాతికేళ్లయినా నిండలేదు. బ్రతక్కేమవుతావు?

మనోహరరావు

పాతికేళ్ళవాళ్లెంతమంది అనుకోకుండా అఘాయిత్యపు చావు చావలేదు?

నిర్మల

ఛీ! ఊరుకో! మళ్ళీ మొదలుపెట్టేవు! రా పోదాం.

(ఇద్దరూ వెళ్ళిపోతారు. తరవాత వేణు ప్రవేశించి)

వేణుగోపాలం

(వాళ్లవేపే చూస్తూ) హారి నీ అన్యాయం కాలిపోను! వాడు రోగంతో హాస్పిటల్లో పడి యేడుస్తుంటే, ఆ ముసిల్దాన్ని యింటిదగ్గిర పడేసి యీ రాస్కెల్సు చేసే వ్యవహారా లివ్వా? ఇవ్వాళేమయినా సరే ఆ విశ్వాస్ గాడి కళ్లు కాస్త తెరవాలి! (వెళ్ళిపోతాడు)

తెర

౧౨

ఐ. డి. హాస్పిటల్. విశ్వాసరావు మంచంమీద పక్కకుతిరిగి ఏదో ఆలోచిస్తూ పడుకుని వుంటాడు. ప్రక్కన ఒకనర్సు.

వేణుగోపాలం

(ప్రవేశించి, చూసి, నిర్ఘాంతపోయి) విశ్వాస్.

విశ్వాసరావు

(ప్రక్కకు తిరిగి) ఎవరు? వేణా? రారా! కూర్చో! ఏమయిపోయినావురా, యిన్నాళ్ళనుంచి? ఎవరూ చెప్ప లేదా నీకు?

వేణుగోపాలం

తెలియకకాదురా! ఏదో తీరుబడిలేక రాలేదు. ఊరికి చిట్టచివర. ఒక పూట ప్రయాణం. అదీగాకుండా యీస్థితిలో వచ్చి నిన్ను హైరాను పెట్టడమేనా యేమ యినావుందా? ఎప్పటికప్పుడు నీసంగతి కనుక్కుంటూనే వున్నాను. ఊఁ! ఇప్పుడెల్లావుంది?

విశ్వాసరావు

ఎల్లా వుండేమిటి? మహా నరకంగా వుంది! ఎరిగివున్న మొఖమేదీ కనబడదు. నువ్వన్నట్లు వూరికి చిట్టచివర!

వ్రాడికి పుత్తరానా అంటే యింకా బాగుంటుంది. ...
ఇప్పుడే నిర్మలా, మనూ వచ్చివెళ్లేరు.

వేణుగోపాలం

మీా అమ్మగారు రాలా?

విశ్వాసరావు

రాలేదు. ఈస్థితిలో నన్ను చూస్తే ఆవిడ గుండె చెదిరి పోతోందిట. అందుచేత ఆవిణ్ణి యింటిదగ్గర వదిలేసి వస్తున్నారు వాళ్ళు!

వేణుగోపాలం

అంతా తమాషాగా వుందిరా! ఎంత బెంగ పడితే మట్టుకు కొడుకుని చూడకుండా వుండే తల్లి వుంటుం దిట్రా ప్రపంచంలో. నాకేం బోధపడటంలేదు. అయినా నాకెందుకు? మీారంతా నాగరికులు! మేమేమయినా అంటే అది సంకుచిత స్వభావంగా కనబడుతుంది. ఐనా చిన్నప్పటినుంచీ స్నేహితుణ్ణిగనక, ఈమాత్రమయినా అనగలుగుతున్నాను. వాళ్ళ గొడవేమీా బాగుల్లేదురా!

విశ్వాసరావు

ఎవళ్ళగొడవరా?

వేణుగోపాలం

అది చాలా డెలికేట్ పాయింట్‌రా? నీకు నలుగురూ

అనుకుండేవన్నీ చెప్పి నిన్ను వత్రీచెయ్యడం కాదుగాని...

విశ్వాసరావు

నువ్వనేదేదీ నాకర్థం గావటంలేదు. చెప్పేదేదో విపులంగా చెప్పు లేకపోతే అసలు చెప్పబోకు. అంతేగాని...

వేణుగోపాలం

నువ్వాట్టే సీరియస్‌గా తీసుకోకూడదు మరి! ఎంత చదువుకున్న వాళ్ళయినా, ఎంత నవీనులయినా, పెళ్ళి అనేది ఒకటి అయింతరవాత, కాస్త లోకానికి ఝడవాలిరా!

విశ్వాసరావు

ఇప్పుడు ఎవళ్ళు ఝడవటంలేదు?

వేణుగోపాలం

ఇతరుల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలుగజేసుకోటం అంత మంచిపని కాదుగాని, అయినా చెబుతున్నాను. ...... ఒక్క సంగతి చెప్తారా: మొగుడు వూళ్లో లేనప్పుడు, తనయింటికి మరెవరయినా సినిమాలకూ షికార్లకూ పోతున్నదంటే నలుగురూ యేమనుకుంటారు?

విశ్వాసరావు

(హాస్యంగా) అట్లా యెవరు వెళ్లేరు?

వేణుగోపాలం

మీ ఆవిడా మీ తమ్ముడూ వెళ్తున్నారు. నలుగురూ నాలుగు మాటలూ అంటున్నారు! నీకూ నాకూ ఆంత ర్యము వుంది గనక ఇంతవరకూ చెప్పగలిగేను. అనేక మంది అనేక విధాల అడిగారు నన్ను...

విశ్వాసరావు

వేణూ! నీ మాటలువింటే నా వళ్ళు మండిపోతోంది! ఆ అనుమానాలు పడేవాళ్లకు బుద్ధిలేదు. అవన్నీ నాకీ స్థితిలో జేశేసి, నావల్లు మండించటానికి నీ కంతకన్నా బుద్ధిలేదు... అమ్మ!...నిర్మలా... మనూ... అల్లాంటి వాళ్ళే అయితే... నాకూదానికీ పెళ్ళి అయ్యేదిగాదు. వాళ్ళిద్దరికీ ఆ విధమయిన ఉద్దేశ్యాలు మొదటినుంచీ లేవు. అయినా వాళ్ళకి ఆ చనువూ, ఆ స్వేచ్ఛా, నేనే యిచ్చాను. తోడబుట్టిన తమ్ముడిమీద, ప్రేమించే భార్య మీద, ప్రాణమిచ్చే స్నేహితుడిమీద అనుమానం పడే వాడు జన్మంతా అల్లా బాధపడవలసిందే!......

పబ్లిక్‌గా సినిమాకు పోతే పాడయిపోయే ఆడది ఎవడు పట్టుకు ఆపితే పాడవకుండా వుంటుంది? నౌకరీతో ఊళ్ళ వెంబడి తిరిగే నాకోసం సిటీలో వుండేవాళ్లు తమ ఆనందం యెందుకు మానుకోవాలి? నువ్విల్లా అపోహ చేసుకుటం

చాలా శోచనీయం! అబ్బా! సిస్టర్! సిస్టర్!

వేణుగోపాలం

నువ్విల్లా అంటావని నాకు తెలుసు! ఇప్పుడు నాళ్లిద్దరూ చెడ్డవాళ్లని నేను అంటంలేను. చెడ్డవాళ్లనిపించుకుందోట్లు గా ప్రవర్తిస్తున్నారనీ కాస్త జాగ్రత్తగా ప్రాణం యివేపీ రానేరావనీ అన్నాను. నిన్ను నొప్పించటం నాకేమన్నా ఆనందమట్రా! (అని పేపరు వంక చూస్తూ వుంటాడు. నర్సు ప్రవేశిస్తుంది. వేణు ఆవిడవంక నిదానించి చూస్తాడు. నర్సు అతనివంక నిశ్చలాగా చూస్తుంది.)

నర్సు

ఎందుకు పిలిచారు?

విశ్వాసరావు

కాస్త పళ్లరసం పోస్తావా? దాహం వేస్తోంది!

నర్సు

అతిగా మాట్లాడవద్దని, అనవసరంగా ఎగ్జర్టు చేయవద్దనీ, చెప్పలా నేను? మెడికల్ స్టూడెంటు బ్రదర్ కాకపోతే ఇంతమంది విజిటర్సునే రానిచ్చ్యం మసలు! (పళ్ళరసం పడుతూ మధ్యమధ్య వేణువంక చూస్తూవుంటుంది)

వేణుగోపాలం

విజిటర్సును రానివ్వకపోతే మానే! మెడికల్

స్టూడెంట్సును కూడా రానియ్యరా?

నర్సు

డ్యూటీ టయింలో తప్పితే వాళ్ళనికూడా రానియ్యం. (చలాకీగా) మీరు మెడికల్ స్టూడెంట్సా?

వేణుగోపాలం

అవును?

నర్సు

ఏ యియర్?

వేణుగోపాలం

రేపు ఏప్రిల్‌లో ఫోర్త్ యియర్‌కు వస్తాను.

నర్సు

(నవ్వుతూ) ఏమిటి గ్యారంటీ? (కప్పు తీసి బల్లమీద పెడుతుంది)

విశ్వాసరావు

ఇన్నాళ్ళమట్టీ తప్పుతున్నానుగదా, యీతఫా అయినా, ఫస్టు ఛాన్సులో ప్యాస్ కానా, అని!

నర్సు

ఓ! ... ... (విరగబడి నవ్వుతుంది)

వేణుగోపాలం

రోగం వచ్చినా కొంటెకూతలు మానవురా నువ్వు?

నర్సు

(వేణువంక అల్లరిగా చూస్తూ వెళ్ళిపోతుంది)

వేణుగోపాలం

ఎవతెరా యిది? వట్టి పటాకీలాగా వుంది?

విశ్వాసరావు

దానిజోలికి బోకు! తడాఖా చూపిస్తుంది! అందరితోను ఆవిడ అల్లాగే సోషల్‌గా వుంటుంది. అది అపార్థంచేసుకుని, నీలాటి వాడెవడయినా, వెర్రివేషాలు వేస్తే గూబ బద్దలుగొట్టి పంపిస్తుంది.

వేణుగోపాలం

ఇప్పుడిదిగూడా పతివ్రతే నంటావేమిటి ఖర్మం?

విశ్వాసరావు

పతివుంటేగా పతివ్రత అంటానికి? ఆవిడ పతివ్రత కాకపోవచ్చును. పటాకీమాత్రం కాదు.

వేణుగోపాలం

చాల్లే ఊరుకోరా! ఇది వెనక మా హాస్పటల్‌లో వుండేది. అప్పుడందరూ... నువ్వేదో ఖబుర్లు చెపుతున్నావు!

విశ్వాసరావు

ఎల్లా తెలుసును నీ కాసంగతి?

వేణుగోపాలం

ఎల్లా తెలుసేమిటి? ప్రతిరోజూ యెవడితోనో కలిసి వెళుతుండేది!

విశ్వాసరావు

అంతమాత్రంతో రంకులు కట్టడమేనా?

వేణుగోపాలం

ఒరేయ్! నీను ఆదర్శాలతో కళ్ళు మూతలు పడ్డాయి! నా కెందుకు కీగొడవ? ఇంకా ఎన్నాళ్ళు పడుతుందన్నాడు డాక్టరు?

విశ్వాసరావు

ఇంకో వారంలో యింటికి పోవచ్చునన్నాడు. ఇప్పుడిప్పుడే పుళ్ళు మానుపడుతున్నాయి.

వేణుగోపాలం

(గడియారంవంక చూసి) నాకు టైం అయింది. పోతున్నాను. మీ నర్సుతో వెళ్ళేవని చెప్పు!

విశ్వాసరావు

నువ్వే చెప్పిపో!

వేణుగోపాలం

(వినిపించుకోకుండా వెళ్ళిపోతాడు)

విశ్వాసరావు

కడుపులో యింత కల్మషం! ఎదటి వాడికి నీతులు చెబుతాడు వీడు! ఈడొచ్చిన యిద్దరు స్త్రీపురుషులు కలిసి తిరిగితే చూసి సహించ లేదు యీ పాపిష్టి లోకం! అయినా ఆ లోకం అనేదాంట్లోనూ కొంత అర్థం లేకపోలేదు ....

తెర

౧3

విశ్వాసరావు యిల్లు. విశ్వాసరావు కుర్చీమీద కూర్చుని అద్దంలో తన మొగం చూసుకుంటూ వుంటాడు.

విశ్వాసరావు

అసహ్యాకర పదార్థాలంటే యీషత్తు సహించను, నిర్మల! నన్నుచూసి తనలో తాను ఎంత అసహ్యించు కుంటోందో మరి! అమ్మ అసలే గుండె చెదిరిపోయింది!

(నిర్మల ప్రవేశిస్తుంది. గృహావేషం.)

నిర్మల

ఎప్పుడూ ఏమిటీ అద్దంచూసుకోడం, ఆ విచార పడటం. అల్లా నిరంతరమూ ఆవేదనపడితే పిచ్చికూడా ఎక్కుతుంది!

విశ్వాసరావు

పోనీ, పిచ్చికూడా ఎక్కనీ! ఈ కోతిరూపం వచ్చిం తరవాత పిచ్చెక్కితేనేం? చచ్చిపోతేనేం?...... పోనీ, పిచ్చేనా ఎక్కనీ, అప్పుడు నువ్వు విడాకులు పుచ్చుకో వచ్చును!

నిర్మల

అమ్మగో మీరల్లా అనుకుంటే నా హృదయంలో విషము పోసినంత ఒట్టు! ఏమిటా దిక్కుమాలిన మాటలు! అందం పోయిందని యే ఆడదీ, మొగుణ్ణి విడిచిపెట్టి పోలేదు. టీకి వేళ అయింది! నీళ్లు పెట్టనా?

విశ్వాసరావు

(అద్దం చూస్తూనే) ఊఁ!

నిర్మల

(విశ్వాసరావు చేతిలో అద్దంలాక్కొని బల్లమీద పెట్టి) ఖులాసాగా వుండండి. దిగులుపడితే పోయిన అందం మళ్ళీరాదు.

(వెళ్ళిపోతుంది)

విశ్వాసరావు

(స్వ) నూటికి 99 మంది ఆడవాళ్ళు అందంచూసి ప్రేమిస్తారు. అందం పోయినతర్వాత అనురాగం యెక్కడ నిలుస్తుంది? ఇంట్లో ఉన్నప్పు డెప్పుడయినా నన్నిట్లా వొంటరిగా వుండనిచ్చేదా, నిర్మల? నన్నుచూస్తే అసహ్యం యేర్పడింది దానికి! (లోపలికి చూసి) ఎప్పుడూ వాడిగదిలో పుస్తకాలు సర్దుతూనో, లేకపోతే వాడి పద్యాలు చదువుతూనో కూర్చుంటుంది! లోకులు

నానావిధాలా అనుకుంటున్నారేమో! వేణూ చెప్పేదు ...
ఏమో

మళ్ళీ, అల్లా అనుకోకూడ దనిపిస్తుంది! తనకు మనూ మీద ప్రేమవుంటే నన్నెందుకు పెళ్ళిచేసుకుంటుంది?... ఇప్పుడీ వికృతరూపం యేర్పడ్డాక నామీద ప్రేమనశించి పోవచ్చు. ఈ వికృతాకారం చూస్తే హిమవత్ పర్వత మంత ప్రేమకూడా యిగిరిపోతుంది!

ఈకాలపుచదువు చదివిన ఆడవాళ్ళదంతా అదో అర్థంగాని స్వభావం! ప్రయోజకుణ్ణి నాళ్లుప్రేమించరు? ప్రేమించినవాడు ప్రయోజకుడు కాకపోతే వాణ్ణి పెళ్ళి చేసుకోరు. పెళ్ళికెవడో పదిడబ్బులు సంపాయిస్తూ వుండే వాడు కావాలి. పెళ్ళి ప్రేమకేమి అడ్డొస్తుంది? ఆ చేసు కున్న వాడేమయినా అన్నాడా? హ్రస్వదృష్టి! సాకు చిత స్వభావం! అన్నీవారికే! ఏమో, నాకుమాత్రంగా, మన పాతపద్ధతులే బాగున్నయి.

ఎప్పుడూ... ఆఫీసు పనితోనో, క్యాంపులుతోనో, చస్తూవుండే నా మీదకన్నా ఎప్పుడూ యింట్లోవుండే మనూమీద... (లోపలికి చూసి) వస్తోంది!

(నిర్మల ఒక టీ కప్పుతో టీ, వేరే గ్లాసులో కొంత టీ పట్టుకుని ప్రవేశిస్తుంది.)

విశ్వాసరావు

ఇంతటిదాకా మనూ గదిలోనే వున్నావే? అప్పుడే ఎప్పుడు టీ తయారు చేశావు?

నిర్మల

నీళ్ళు స్టౌమీద పెట్టి ఇంతట్లో అతనిగది అంతా చికాకుగా వుంటే కొంచెం సర్దాను. ఏం సర్దితేనేం? క్షణాలో ఆ పుస్తకాలన్నీ అటూయిటూ పారేసి పోతాడు.

విశ్వాసరావు

(కప్పు అందుకుంటూ) ఉహూఁ! మనూనికూడా రానియ్యక పోయినావా?

నిర్మల

ఇవ్వాళ దేనికో తప్పకుండా రమ్మని శారద ఉత్తరం రాసింది. అందుకని కాస్త తొందరగా చేశాను.

విశ్వాసరావు

శారద ఎవరు?

నిర్మల

ఈ మధ్య మీకు మతికూడా పోతోంది? శారద నా క్లాసుమేటు. ఇప్పుడు మనూకు క్లాసుమేటు.

విశ్వాసరావు

నీకు క్లాసుమేటు అయితే మనూకుగూడా అయివుం

డాలిగా... ఆవిడ మనింటికెప్పుడూ రా లేదే?

నిర్మల

ఎందుకురాలా? నాలుగయిదుమాట్లు వచ్చింది. ఆవిడ వచ్చినపుడెల్లా మీరు క్యాంప్‌కు వెళ్ళటమేగా?

విశ్వాసరావు

అవును. ఎప్పుడూ క్యాంపులమీద తిరిగేనాడికి ఎవరి సంగతీ యెల్లా తెలుస్తుంది? ... అయితే, యివ్వాళ తమరు వెళ్ళాలా?

నిర్మల

ఆవిడరమ్మని రాస్తే, వెళ్ళకపోతే యేం బాగుంటుంది? (అతనిచేతులోని కప్పులో గ్లాసులోవున్న టీ పోస్తూ) దబ్బున తాగండి. నేనింకా డ్రెస్ చేసుకోవాలి!

విశ్వాసరావు

(తాగుతూ) ఆవిడెవరో రమ్మంటే, తమరు వెళ్తానంటే నేను వద్దంటేమాత్రం యేం బాగుంటుంది? (కప్పు సాసరు యిచ్చేస్తాడు)

నిర్మల

ఊహూఁ! (అని అనుకుని లోపలికి వెళ్లిపోతుంది)

విశ్వాసరావు

వాడిసంగతి వస్తేచాలు మొగం గంపెడంత అవుతుంది.

వంటరిగా యింట్లో వున్నానుగదా? కాస్సేపు నాదగ్గిర కూర్చోగూడదూ?

ఈ స్వతంత్రత, యీ స్వేచ్ఛావిహారం, నేనే నేర్పాను. ఇది స్వయంకృతాపరాధం! చెంపలు వేసుకోవాలి.

(నిర్మల డ్రెస్ చేసుకుని ప్రవేశించి)

నిర్మల

వెళ్ళనా?

విశ్వాసరావు

వెళ్ళండి!

నిర్మల

అత్తగారు యింట్లో లేరు, వెళ్లేనని చెప్పండి! (వెళ్తుంది)

విశ్వాసరావు

(స్వ) వెళ్లొద్దంటే మనస్పర్థలూ, వైమనస్యాలూ, అన్నీ! బహుశా అక్కడికి వాడుగూడా జేరతాడు. ఇదంతా, యీ పెళ్లి అనే మహాపరాధం చేయటంవల్ల నేగా?

చదువురాని పల్లెటూరిపిల్లని చేసుకుంటే బ్రతికడం కన్నా బుద్ధితక్కువపని వుండదనిపిస్తుంది. కాక యిల్లాంటి నాగరికత తరుణీమణిని చేసుకుంటే వ్యవహారం యీ విధంగా పరిణమిస్తుంది! ఈ మొగజాతికి ఆడజాతితో నిమి

త్రంలేకుండా పోయేమార్గం యేదయినా ఉంటే బాగుం డును ......

(మహాలక్ష్మమ్మగారు ప్రవేశిస్తుంది)

మహాలక్ష్మమ్మ

నిర్మల ఏదిరా, అబ్బాయీ!

విశ్వాసరావు

ఎవరో స్నేహితురాలు రమ్మందిట! వెళ్ళింది. నువ్వింటో లేవుటగా.

మహాలక్ష్మమ్మ

లే కేమయినాను? పెరట్లోకి వెళ్ళేరు. ఇంతట్లోకే మునిగి పోయిందా? ఇంట్లో పెద్దదాన్ని ఉండీ చచ్చిందాంతో జమ. (కన్నీళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోతుంది)

విశ్వాసరావు

నువ్వేకాదు! నేనూ అంతే!

తెర

౧౪

విద్యార్థినుల వసతి గృహము. సాయంత్రము. శారద కుర్చీమీద కూర్చుని మెల్లిగా పాడుతూ ఏదో పత్రిక కాగితాలు తిరగ వేస్తూ వుంటుంది. నిర్మల ప్రవేశించి పాట అయేదాకా నిలబడి సాలోచనగా వున్న శారద రెండుకళ్ళూ మూసింది.

శారద

ఎవరది?

నిర్మల

(మాట్లాడదు)

శారద

(చేతులు తడుముతూ) రోహిణీ! శబరి! సగుణ!

నిర్మల

ఊహూఁ!

శారద

ఓ! నిర్మల! (నిర్మల చెయిబట్టుకు ముందుకు లాగి కూర్చోబెట్టి) అబ్బ! యెన్నాళ్ళకు కనబడ్డావుమ్మా? యెక్కడా దర్శనమే లేదు!

నిర్మల

అవును. తమరికేదో కొత్తకొత్త సందర్శనాలవుతూ

పూంటే ఘుం వర్ణనాలతో పేంపని?...... ఇంకా రాలేదేం?...

శారద

ఎవరు?

నిర్మల

అబ్బా! ఏం దాపరికం? ఎవరొస్తూవుంటా రిక్కడికి. ...వారు!

శారద

ఇక్కడికి అనేకమంది వస్తూవుంటారు. వారిలో ఎవరు?

నిర్మల

పిల్లి పాలు తాగుతూ ఎవ్వరూ చూడటంలేదనుకుంటుం దట! పోనీ, నువ్వెంత తెలియనట్టున్నావు గనక ప్లెయిన్ గా అడుగుతున్నాను. మనూ యింకా రాలేదేం?

శారద

(దరహాసంతో) అల్లా అడిగితే యిందాకనే చెప్పే దాన్ని. (ఆలోచించి) ఎందుకో నాకు తెలియదు!

నిర్మల

ఊఁ! తెలియదు. నాకు చెప్పనైనా చెప్పేప్రకారం గదూ! ఎందుకయినా వెర్రిబాగులదాన్ని నేనుగాని... మా మాచిజంట! (ఊరికే నవ్వుతుంది)

శారద

ఎందుకా నవ్వు!

నిర్మల

ఏంలేదు. ఏదో సామెత తల్లక్రిందులయిందే అని!

శారద

ఏంసామెత?

నిర్మల

ముసలిమొగుడూ, పడుచుపెళ్ళాము కాస్తా పడుచు మొగుడు ముసలిపెళ్ళాము అయిందే అని! (నవ్వు)

శారద

ఛాల్లే! ఊరుకుందూ! అబ్బ! ఎన్నికబుర్లయినా చెప్పనీ! ఈ మొగవాళ్ళనోట్లో చస్తే రహస్యందాగదు. పోనీలే సామెత తల్లక్రిందులయితే! ముసలిమొగుడు పడుచు పెళ్ళాము యెంత అవస్థపడతారో, పడుచుమొగుడు ముసలిపెళ్ళాము అంత సుఖపడతారు. ......

నిర్మల

కావచ్చును. కాని అనవసరంగా అతన్నేమీ అనకు! నీ సంగతేమీ అతను చెప్పలేదు. అతని సంగతే అతను చెప్పుకున్నాడు. నువ్వు చెప్పకపోతే నాకు తెలియదనుకున్నావేం?... అవునుగాని ఎప్పటినుంచి యీ వ్యవహారం?

శారద

నేను నీకు చెప్పటానికి నువ్వు కనబడితేనా... ఇప్ప టినుంచీ అని చెప్పటానికి యిదేం అడ్వైఖరాసునామా యేమిటి?... అయినా నన్నడుగుతా వెందుకు? మీ మనూనే అడుగు!

నిర్మల

ఇంకా మా మనూ యేంటి? అన్ని హక్కుల్తో నీకు అమ్మేసుకున్నాక!

శారద

నాకే హక్కుల్తోను అమ్మేసుకోలేదు. నేనే యే హక్కులు యే షరతులు లేకుండా నన్ను నేను సమర్పించుకున్నాను.

నిర్మల

అంటే పెళ్ళి చేసుకోరా?

శారద

ఎందుకు పెళ్ళి?

నిర్మల

అహాహా! తగినవాళ్ళు దొరికారు! ఆ మాట ఖబుర్లు వింటుంటే యీ పద్ధతులకు ఒప్పుకుండే ఆడదెవతయినా వుంటుందా, అనుకుండేదాన్ని! శారదాదేవి ప్రందని తెలి

యగు! ఇవన్నీ ఉపన్యాసాల్లో చెప్పటానికి పనికి వస యి గాని అసలు జీవితంలో పనికివస్తయ్యా శారదా? ఈ పెళ్ళి అనేదే లేకపోతే యీ మొగవాళ్ళు మనం చెప్పిన మాట వింటారా? ఆ బంధానికి కట్టుబడ్డప్పుడే వాళ్ళని నమ్మడానికి వీలులేదు. అది లేకపోతే యింకేమయినా ఉందా?

శారద

మొగవాణ్ణి తనుచెప్పినమాట వినిపించలేని ఆడది, పెళ్ళిచేసుకున్నా వొకటే, చేసుకోకపోయినా వొకటే! ఆ వివాహ శృంఖలాలు, ద్రోహశీలురైన మామూలు మనుష్యులకు, గాని దౌర్బల్యా లన్నింటికీ అతీతులయిన మనూకి గాదు.

నిర్మల

తనకు నచ్చిన మొగవాడు, ధర్మరాజుకన్నా గొప్ప వాడట! నిజంగా మనూ, వీటికన్నింటికి అతీతుడే! అయినా...

శారద

ఊఁ! అయినా?

నిర్మల

ఏమీలేదు. రేపతనికి నీ మీద మోజు దీరిపోతుంది.

అప్పుడేం జేస్తావు?

శారద

రేపు నీమీద నీమొగుడికి మోజు తీరిపోతుంది. అప్పుడు నువ్వేంజేస్తావు?

నిర్మల

(నవ్వుతూ) మనోవృత్తికి వ్యాజ్యం వేస్తాను. నలుగురితో చెప్పి అల్లరిచేస్తాను!

శారద

నువ్వింకా తెలివయిందాని వనుకున్నాను! వ్యాజ్యాలు వేస్తేను, నలుగురితో చెప్పి అల్లరిచేస్తేను పోయిన మోజు మళ్ళీ వస్తుందా? పెళ్ళిచేసుకోటం మనోవృత్తికి వ్యాజ్యం వెయ్యటానికి వీలు కలిగించుకుంటానికన్నమాట ప్రేమ నలుగురూవచ్చి నిర్బంధిస్తే నిల్చేదికాదు. విడిపోటానికి వీల్లేని ప్రేమబాధం వుండాలిగాని అనుమానమూ, అవిశ్వాసమూ, ప్రధానంగా కలిగిన వివాహబాధమూ, కావలిసింది?

నిర్మల

సరే! ఇంకేం? ఆ స్త్రీలా సొసైటీలో మీరుగూడా చేరండి బాగుంటుంది!

శారద

వేరే చేరటమెందుకు? ప్రేమ పారతంత్ర్యాన్ని పోగొట్టు ఈ ప్రపంచాన్నే ఒకస్వేచ్ఛా ప్రేమస్వర్గం చేసేస్తాము నేనూ, మనూ!

నిర్మల

భేష్! భేష్! శారదా! మనూకి తగినభార్యవి! విప్లవం విప్లవాన్నివరించింది! ఏమహా విప్లవం పుట్టబోతోందో తెలియదు!... నీకూ మనూకూ నా ఆశీస్సులు. అబ్బా వాదనతో మెదడంతా వేడెక్కింది! ఒక్కపాట పాడుదూ?

శారద

ఏంపాడను? (ఆలోచించి, ఆపలేనే యోకి... అని పాడును. కొంతసేపయ్యాక నిర్మలకూడా అందుకుని యిద్దరూ పాడుతూ వుంటారు)

తెర

౧౫

మెడికల్ హాస్టలులో వేణుగది. వేణు, కృష్ణారావు చదరంగం ఆడుతూ వుంటారు.

కృష్ణారావు

(ఏదో పాటపాడుతూ ఎత్తులు చూస్తూవుంటాడు. పాటఅయినాక) అబ్బా! వెయ్యి! ఏం బ్రదర్! ఏం తమాషా అనుకుంటివా? (మీసం మెలిపెడతాడు)

వేణుగోపాలం

(కొంచెంసేపు చూసి ఎత్తువేసి) కట్టిందయ్యా ఆట. కట్టిందయ్యా బాబు కట్టిందయ్యా!...

కృష్ణారావు

(చూసి) యెక్కడకట్టిందోయ్? ఇక్కడ తెరిచి వుంది! ఏం తమాషా అనుకుంటివా? నేనేం నోరులేని మనూ అనుకుంటివా? మై బహుత్ అర్జున్ హై! (మీసం తిప్పుతూ పాటపాడతాడు.)

వేణుగోపాలం

(గళ్ళవంక దిగాలుగా చూసి) అరరే! వాట్ యాన్ యాస్ ఐ యామ్!

కృష్ణారావు

యాజ్ఁ యూజువల్ బ్రదర్! ఎత్తిస్తాను తీసుకో! (సర్దుతూ) ఏం మనూ! ఎక్కడా కనబడటం లేదేమి వోయ్.

వేణుగోపాలం

హూఁ! వాడెక్కడ కనబడతాడు?... నువ్వేమి అర్జునుడివి: అర్జునుడంటే వాడూ అర్జునుడు! తన్నా గొయ్యా సవ్యసాచి!

కృష్ణారావు

(ఆత్రంగా) ఏం బ్రదర్! ఏమి సంగతి?

వేణుగోపాలం

ఏమీ లేదోయ్! ఆ శారద నెరగవూ? మనూకో ఖాన్సు సీనియర్. రేపు ఫైనల్ ఇయర్ కు పోతోంది... (అర్థోక్తి)

కృష్ణారావు

ఆఁ! ఆఁ! ఆ చామనచాయ పొడుగాంటి ఆమె!... ఆమె వానికన్నా పెద్దదివోయ్! నీదంతా యెప్పుడు వట్టి లఫూట్ సంగతి?

వేణుగోపాలం

నువ్వో పెద్ద మఘవి! ఒకళ్ళ కొకళ్ళు నచ్చాలిగాని,

పెద్దేమిటి, చిన్నేమిటి? ఇంటిదగ్గర ఒదినా, యిల్లుబది తే శారదా, అల్గా కలిసిరావాలి!

కృష్ణారావు

ఛా! ఛా! ఏమి మాటలువోయ్! ఆమెనుచూస్తే తల్లి మాదిరి వుంటుంది! అసలు వాడల్లాంటివాడు కాడు బ్రదర్!

వేణుగోపాలం

నీ మొహం, నీకు తెలియదు! ఎవళ్లూనమ్మకుండా వుండ టంకోసం యీకాలం ఆడవాళ్ళు అల్గాంటి సంబంధాలే పెట్టుకుంటారు! ... వాళ్ళగొడవతో మనకేమిటిలాభం గాని, మంచి సాంగ్ ఒకటి పాడు! (ఆడే చదరంగం అవ తలకు తోసేస్తాడు)

కృష్ణారావు

అర్రరే! వోడిపోయినావని వప్పుకున్నావన్న మాట. రైట్! (పాటబాడుతూ వుంటాడు)

వేణుగోపాలం

(పక్కకుచూసి) అరరే! వార్డెన్ రౌండ్స్‌కు వస్తు న్నాడు! నీరూమ్‌కు నువ్వుపో! లేకపోతే పావలావడ్డిస్తాడు

కృష్ణారావు

అవునుంనోయ్! (వెళ్ళిపోతాడు)

తెర

౧౬

విశ్వాసరావు యిల్లు. నిర్మల తలదువ్వుకుని, తల్లో పువ్వులు పెట్టుకుని, టీపాయ్‌మీద టీ సెట్టుపెట్టి కూర్చుని త్యాగరాయకృతి "ఇంత పరాకా" అని పాడుతూ వుంటుంది)

(మనోహరరావు ప్రవేశించి పుస్తకాలు బల్లమీద పెట్టి టీపాయ్‌ముందు కూర్చుని)

మనోహరరావు

నిర్మలమయిన వీణా గానం, శ్రమ హరించే టీ నీళ్లు

నిర్మల

హృదయం హరించే శారదా వుంటే యింకేమీ అక్కరలేదు!

మనోహరరావు

అవును! ఇంకేమీ అక్కరలేదు. (టీ పోసుకోబోతాడు)

నిర్మల

ఉండు! ఉండు! నేనొచ్చి పోస్తాను!

మనోహరరావు

ఎందుకూ? స్వయంసహాయం చాలా ఉత్తమమైనదన్నారు పెద్దలు!

నిర్మల

అది కొన్ని విషయాల్లోనే! అని టీ పోసి చెమిచా కోసం వెతుకుతూ వుంటే అది క్రిందబడి పోతుంది. నిర్మల తియ్యబోతే)

మనోహరరావు

ఛీ!-ఛీ! క్రిందపడ్డ స్పూన్ ఉపయోగించ గూడదు. ఊళ్ళో కలరా వుందిగూడా! చేత్తో వెయ్యి. కాకపోతే యింకో స్పూన్ పట్రా!

నిర్మల

ఈ డాక్టర్లతో యిదేచావు! ఊళ్ళో కలరావుంటే మనయింట్లో నేలకేం? ఇంట్లోకి పోయి యింకో చెంచా తేలేను. నోరు తెరు! నోట్లో నోరెడు పంచదార పోస్తాను.

మనోహరరావు

అది మంచిపని! కలరా సంగతి నీకు తెలియదు. అది ఎక్కడపుడుతుందో ఎప్పుడు పుడుతుందో చెప్పలేము. మనకు తెలియకుండానే మనం అనేక కలరా జెర్ములను క్యారీ చేస్తూ వుంటాం!

నిర్మల

అంత అఖాయిత్యంగా పుట్టే కలరా ఎన్ని జాగ్రత్తలు

పడ్డా పుడుతుంది. కలరా పురుగులు మనయింట్లోనే వుంటే మనకెప్పుడూ కలరాపుట్టలేదేం?, నోరుపారేస్తేసరి! అన్నీ అవాచకపుమాటలే!

మనోహరరావు

ఒదినా! నువ్వు పక్కా ముసలమ్మకు మల్లే మాట్లాడుతున్నావు. (టీకప్పు చూపించి) ఇవ్వాళ చైనావాళ్ళ టీ తాగమంటావా? పంచదార వెయ్యవేం?

నిర్మల

నోరు తెరు! నోటినిండా పంచదార వేస్తాను. మళ్ళా యిల్లాంటి వాగుడు వాగకుండా!

మనోహరరావు

(నోరు తెరుస్తాడు. నిర్మల అతనినోట్లో పంచదార వేస్తూవుండగా, విశ్వాసరావు ప్రవేశిస్తాడు. ధోవతి, షర్టు, కోటు, కాళ్ళకు చెప్పులూ, నిర్మలవంకా మనోహరంవంక క్షణం చూస్తాడు. వాళ్ళు గమనించరు. తలుపాకి ఎలోపలికి వెళ్ళిపోతాడు.)

మనోహరరావు

(పక్కకుచూసి) అన్నయ్యా! (టీకప్పు అందిస్తాడు.)

నిర్మల

ఏం అయితే? (లోపలికిచూసి) కోటువిప్పి వస్తారు!

(కప్పు, సాసరూ అందుకుని లోపలికి పోతుంది.)

(విశ్వాసరావు విచారంగా లోపలినుంచి ప్రవేశించి ప్రక్కనవున్న పడక కుర్చీ లాక్కుని కూర్చుంటాడు మనూను గమనించ కుండానే)

మనోహరరావు

(క్షణం విశ్వాసరావువంక చూచి) అల్లా వున్నావేంరా?

విశ్వాసరావు

(మాట్లాడడు)

మనోహరరావు

ఏమిత్రూ! దిక్కుమాలిన విచారం ఎప్పుడూను?

విశ్వాసరావు

(పౌరుషంగా) తమ ఆదరణానురాగాలకీ, సలహాలకీ చాలా ధన్యవాదాలు. ప్లీజ్ లీవ్ మి ఎలోన్!

మనోహరరావు

(చిన్నపోయి కాస్సేపు ఆలోచించి పోయి టెన్నిస్ రాకెట్ పుచ్చుకు ప్రవేశించి) క్షమించు! నేను టెన్నీసుకు పోతున్నాను.

విశ్వాసరావు

(మాట్లాడడు)

మనోహరరావు

(మళ్ళీ చిన్న బుచ్చుకుని వెళ్ళిపోతాడు.)

నిర్మల

(టీ కప్పుతో ప్రవేశించి విశ్వాసరావువంక చూసి) అల్లావున్నారేమండీ? (అటూ యిటూ చూసి) మనూ యేడండీ?

విశ్వాసరావు

(మాట్లాడడు)

నిర్మల

(టీకప్పు విశ్వాసరావు చేతికిచ్చి) ఏమిటండీ, యీ వైఖరి? (అటూ యిటూ చూసి) మనూ యేడండీ?

విశ్వాసరావు

(చిరాకుగా) మనూ! మనూ! మనూ! ఇరవైనాలుగు ఘుంటలూ మనూ! (పళ్ళు కొరుతాడు)

నిర్మల

(ఖంగారుగా) ఏమిటండీ, ఆమాటలు? ఏమిటీ గందరగోళం?

విశ్వాసరావు

హుఁ! గంద్రగోళం! గంద్రగోళం! నీరు గంద్రగోళం గానే వుంటుంది! (నిర్మలవంక తీక్షణంగా చూసి) నిర్మలా!

నువ్వింక ముందా వెధవతో అంతచనువుగా వుండకూడదు. వుండటానికి వీల్లేదు. ఏంతమాత్రమూ వీల్లేదు.

నిర్మల

ఏమిటా మాటలు? ఎందుకని?

విశ్వాసరావు

ఎందుకని? ఎందుకని? (చేతులో కప్పు విసిరికొడతాడు)

నిర్మల

మీకేం పిచ్చా? మనకు తెలియకుండానే, మన యింట్లో కలరా పుట్టొచ్చని మనూ చెప్పినమాట క్షణం లోనే నిజమయిందే?

విశ్వాసరావు

అవుతుంది! వాడేంచెప్పినా అది నిజమౌతుంది! నే నేం చెప్పినా అది అబద్ధమౌతుంది. ఈ కలరా పుడు తుందని ఆ వెధవకు ఎప్పుడో తెలుసు. వాడికీ కలరా పుట్టి చాలా రోజులయింది. కనుక్కో లేకపోయినాను. 'మీకేం పిచ్చా!' పిచ్చే! నాకిది పిచ్చే! పిచ్చెత్తడానికి యింతకన్నా యేంగావాలి?

నిర్మల

మీరు చెప్పిందేమిటి? నే నబద్ధమన్న దేమిటి? అనవ సరంగా అతన్నెందుకు తిడతారు? ఎందుకు మీకు పిచ్చె

త్తడం?

విశ్వాసరావు

నిర్మలా! మీ పాపపుబండి ఎన్నాళ్ళో నడవదు. నడవటానికి వీల్లేదు. నేను నిజంగా— సీరియస్‌గా చెబుతున్నాను. నువ్వింక ముందా వెధవతో మాట్లాడగూడదు. ఆ విశ్వాసఘాతకుణ్ణి నరికినా పాపంలేదు.

నిర్మల

(కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ) మనూ సోదరుడిలాంటివాడు! మీకెందుకా అనుమానం? నేను ప్రమాణం చేసి చెపుతున్నాను. నాకతడు కేవలం సోదరుడిలాంటివాడు.

విశ్వాసరావు

కులటకు కంటివెంట కన్నీళ్ళు, నోటివెంట ప్రమాణాలు, వర్షం కురిసినట్లు కురుస్తయి!

నిర్మల

(స్త్రీ [illegible]) [illegible] [illegible]ం డంతటితో! నేను కులటను ప్రో లా సెట్స్ యి. గా[illegible] [illegible]నమూ, ఆత్మ గౌరవమూ వున్న [illegible] ! ఆటల్లా తగలేశావేమిట [illegible] [illegible]డాలో, ఎవరితో మాట్లాడ[illegible]ందో నాకు తెలుసును. మీరు మాట్లాడమన్నప్పుడు మాట్లాడి, మానెయ్యమన్నప్పుడు మానెయ్యటానికి, నేనేమి ఆత్మలేని పాషాణాన్ని కాదు. మీరు రుజువు

చెయ్యలేని లోపాలు నామీద ఆరోపించకండి! మీరు నాకు భర్తలు కావచ్చును! నేనుమాత్రం మీకు బానిసను గాను. ఆసంగతి మీరు తెలుసుకోవాలి! (వెళ్ళిపోతుంది)

విశ్వాసరావు

(తలపంకించి) చనువుకున్న పెళ్ళాము! ఎవరితోను చెప్పటానికి వీల్లేని గృహచ్ఛిద్రము! నోరుమూసుకుని, చెంపలేసుకుని వూరుకోవాలి!

ఏకగర్భ జనితుడయిన సోదరుడు! నా హృదయంలో విషం పోస్తున్నాడు! ఛీ! ......

తెర

౧౭

టెన్నిస్ కోర్టు పక్క బెంచీ. సాయంత్రం. మనోహరరావు మెల్లిగా ప్రవేశించి, రాకెట్టు క్రిందపెట్టి ఆలోచిస్తూ కూర్చుంటాడు. కొంతసేప యింతరవాత వేణు వెనకగా ప్రవేశిస్తాడు.

వేణుగోపాలం

(స్వ) టెన్నిస్ కోర్టులో గూడా, ఏదో ఆలోచనే వీడికి! ఇద్దరు పెళ్ళాల మొగుడు యిరుక్కు చచ్చాడన్న ట్లుగా వుంది వీడి అవస్థ! (మనూ బుజంమీద చెయ్యి వేసి) ఏమిట్రా! ఆ దీర్ఘాలోచన?

మనోహరరావు

(మాట్లాడడు)

వేణుగోపాలం

(నవ్వుతూ ... మటంతా లా సెట్స్ పుచ్చుకోడం, కోర్టు ... చ్చాడంగా వుంది యీమధ్య నీ పని ... ?

... వు

... పే చిరునవ్వు నవ్వి)

వేణుగోపాలం

(మనూతల చేత్తోయెత్తుతూ) ఏమీ లేదేమిటి? ఎందు కా విచారం? కాస్త నాక్కూడా చెప్పు! నేనూ నీ విచారంలో భాగం పుచ్చుకుంటాను!

మనోహరరావు

వేణూ! నా ప్రవర్తనలో నిజంగా, నీకూ దోషం కనబడుతోందా? నిజం చెప్పు!

వేణుగోపాలం

(స్వ) ఏదో మునిగింది! (ప్ర) నే నేం అన్నానురా? "ఆటల్లా తగలేశావేం?" అన్నాను. అంతేగా!

మనోహరరావు

వేణూ! నేను నిజంగా తెలుసుకోవాలని అడుగుతున్నాను. నీ మీద కోపం వచ్చికాదు. నీ లా సెట్సు అన్న మాటకు నా కనేకమంది లవర్సు వున్నారనేగా నీభావం? నేనంత నీతి నియమ రహితుణ్ణనీ, ఆదర్శ శూన్యుణ్ణనీ నీ భావంకాదూ? నిజం చెప్పు!

వేణుగోపాలం

అది గాదురా! ఎప్పుడూ వున్నదాని కిప్పుడు కొత్తేముంది? ఊరికే యేదో మాటవరస కన్నాను నోరూరుకోక. కోపమొచ్చిందా? క్షమించు స్నేహితుడి లోపాలు!

స్నేహితుడివిగదా! క్షమించాలి.

మనోహరరావు

హుఁ! "ఎప్పుడూ వున్నదానికి"— వేణూ! నువ్వా నాడు నీ గదిలో వెలిబుచ్చిన సందేహం, దృఢంగా, నీ మనస్సులో యేర్పడ్డ అనుమానమేనా?

వేణుగోపాలం

అదీ ... పెద్ద యిదేం లేదురా! నువ్వల్లా ఫీల్ అయితే నేనేం చెప్పలేను మరి! ఇల్లాంటివి చాలా తేలిగ్గా తీసుకోవాలి! ఫ్యాక్ట్సు ఆర్ ఫ్యాక్ట్సు అనుకుని! ... ఆ అనుమానం ఒక్క నాకేగాదు ......

మనోహరరావు

(తీక్షణంగా) వేణూ! ఆ అనుమానం, నీ వొక్కడికేగాకుండా, అందరికీ— లోకులందరికీ— ఉందా? నిజం చెప్పు!

వేణుగోపాలం

అబద్ధం చెప్పాలని నాకేం ఖర్మంరా? చెప్తాను విను! మీ కుటుంబంసంగతి అంతో యింతో యెరిగిన ప్రతివాడికీ, యీ అనుమానం ఉందిరా! కాకపోతే యెదటపెట్టి అనలేరు అందరూ! అంతే! పాపం పుణ్యాం భగవంతుడికెరిక! లోకం నోటికి మూకు ళ్ళెయ్యలేం గదా?

మనోహరరావు

(పెద్దనిట్టూర్పు విడిచి) అదా సంగతి?

వేణుగోపాలం

ఏ సంగతి?

మనోహరరావు

ఏ సంగతీ లేదు! అయితే వేణూ! ఈ విషయంలో మా... నా... అన్నయ్యకు గూడా... అనుమానం ఉందంటావా?

వేణుగోపాలం

ఎందుకుండదురా? వాడికిమాత్రం కళ్ళు లేవా? చెవులు లేవా? అయినా యెందుకా చర్చంతా యిప్పుడు? ఏమయినా అయిందాయేం?

మనోహరరావు

ఏమీ కాలేదు. ఊరికే అడుగుతున్నాను. అంతే!

వేణుగోపాలం

పోనీ దాచుకో! యింకా కెలికి నీ మనస్సు ఎందుకు బాధ పెట్టాలి? నేను పోతున్నాను. ఊరికే మనస్సు కష్ట పెట్టుకోబోకు!

(వెళ్ళి పోతాడు)

మనోహరరావు

(తలపంకించి కాలితో నేలరాస్తూ) ఈ అనుమానం ప్రపంచమంతటికీ వుంటే వాడికి మాత్రం ఎందుకు వుండదు?... అవును! అన్నయ్యకు కూడా మా మీద అనుమానమే!

నెల్లాళ్ళ బట్టీ పరధ్యాన్నమూ, తూష్ణీంభావమూ, ఇవ్వాళ వాడు నాయందు కనపరచిన పారుష్యమూ— అవును! సందేహము లేదు. వాడికీ మామీద అనుమానమే!

నా సహోదరుడికి — నాతో తిని, నాతో పెరిగి, నేనంటే ప్రాణాలు విడిచే విశ్వాస్‌కి — నామీద, తను చిన్నప్పటినుంచీ యెరిగిన నామీద, నాకు సహోదరి వంటి నిర్మలమీద అనుమానం!

అంత ఉదార స్వభావుడు, అంత విద్యావంతుడు, వాడే అనుమాన పిశాచానికి బలి అయితే, అజ్ఞానులు, సంస్కార విరహితులు అయిన లోకులు అనుమాన పడటంలో ఆశ్చర్యం ఏముంది? ......

ఛీ! ఈ మానవజాతి ఔదార్యంలో, హృదయౌన్నత్యంలో నాకు విశ్వాసం నశించింది! ఉచ్ఛృంఖల సంబంధాన్ని భేదించలేని యీ నీచ ప్రపంచం నా సహయోగ్య

మయింది కాదు ......

పవిత్రప్రేమ పుష్ప పరిశోభితమైన నిర్మలా విశ్వాసుల ప్రేమవృక్ష నిర్మూలనానికి నేను వేరుపురుగునయినాను.

ఆ ప్రేమాంకురానికి కారణభూతుణ్ణి నేను! దాని నాశనానికీ కారణభూతుణ్ణి నేనే! (ఆలోచించి) అంతే! తప్పదు. అంతకన్నా మార్గాంతరం లేదు!

(గడియారంవంక చూసి) ఆరయింది! శారద దగ్గరకు పోవచ్చు, ఆఖరుమాటు! ఆ సమున్నతశరీరలావణ్యంలో మహారాజ్ఞీత్వాన్ని మెచ్చుకుని, ఆ విశాలనేత్రగోళాల్లో అమృతస్ఫూర్తులు చవిచూసి, ఆ మనోహర కంఠస్వరంలో మాధుర్యపు సెలయేళ్ళ కలకలధ్వనులు విని...... శారదను తలుచుకుంటే నా త్యాగ సంకల్పం సడిలి పోతోంది!... (రాకెట్ తీసుకుని వెళ్ళిపోతాడు)

తెర

౧౨

విశ్వాసరావు యిల్లు. గదిమధ్య నిర్మలబల్లనానుకొని నుంచుని, ఏదో ఆలోచిస్తూ వుంటుంది. రాకెట్ పుచ్చుకుని మనూ ప్రవేశిస్తాడు

మనోహరరావు

ఒదినా! అల్లా వున్నావేం?

నిర్మల

(అతనివంక నిశ్చలంగా క్షణంసేపు చూసి) నువ్వింక మీదట నాతో మాట్లాడకూడదు. (దృష్టివాల్చి) క్షమించు! (వెళ్ళిపోతుంది)

మనోహరరావు

(తెల్లపోయి, నీరవుడై, రాకెట్ బల్లమీద జారవిడిచి, నిర్మల పోయినవంకే చూస్తూ) ఒదినా! నీకు నేను శత్రువున్నా? అవును. శత్రువున్నే! నీ దాంపత్యశాంతిని నాశనం చేసిన మహా అవివేకిని! నేను శత్రువుణ్ణికాక ఏమౌతాను? అవును— తప్పును! ఇకతప్పును!

(బయటికి పోతాడు)

తెర

౧౬

మనోహరరావు గది. రాత్రి. బల్లముందు కుర్చీ, బల్లమీద చాలా పుస్తకాలు. బల్లమీద గడియారం 3 గంటలు చూపుతూ వుంటుంది. మనోహరరావు రాస్తూవుండి కాస్సేపయ్యాక విన్నట్లు నటించి కలం బల్లమీద పెట్టి—

ఇంకా యేమో ఘర్షణ పడుతూనేవున్నారు, అన్నయ్యా, వదినా! ప్రపంచం అంతా సుఖ దుఃఖాలకు అతీతమయిన నిద్రావస్థలో మునిగివుంది. ప్రేమ బద్ధులయిన స్త్రీలు, పురుషులు వివశులయి తన్మయత్వం చెందే ప్రత్యూషవేళ సమీపిస్తోంది! నా వల్ల, నా అవివేకం చేత, యీ దంపతులకు మాత్రం శాంతి లేదు. (బల్లవంక చూసి) ఉత్తరాలు పూర్తి అయినవి. (ఒక ఉత్తరం తీసి చేత్తోపట్టుకు చూస్తూ) శారదకు ... శా-ర-ద-కు (ఉత్తరం గుండెలకద్దుకుని డ్రాయరు సొరుగులాగి ఫోటో తీసి క్షణంసేపు చూసి) శారదా! నీతో చేయికలిపి ప్రేమ జీవనస్వర్గనిర్మాణంచేసి భావియువతీయువకులకు మార్గదర్శి కాగల మహాదృష్టం యీ దౌర్భాగ్యుడికి లేదు. (ఫోటోవంకే చూస్తూ) శెలవు! శారదా! నా శారదా! నన్ను మరచిపో! నీ కోసం, నీ శాంతిసౌఖ్యముల

కోసం వెయ్యి ప్రాణములను విడవగలను. కాని ఆ అదృష్టం నాకు లేదు. శలవు: (ఫొటో మళ్ళీ గుండెల కద్దుకుని బల్లమీద పెట్టేసి బల్లమీద చెయ్యి వేస్తూ) మెడిసిన్! సర్జరీ! మిడ్ వైఫరీ!

శారద తనకు మిడ్ వైఫరీ లోను, నాకు సర్జరీలోను డిస్టింక్షన్ వస్తే కాలేజి డే నాడు ఒకళ్ళ తరవాత ఒకళ్ళుగా మెడల్సు పుచ్చుకోవాలనేది. కష్టపడి యిన్నాళ్లు చదివేను. డిగ్రీ పుచ్చుకుండే ప్రాప్తం లేదు. (పుస్తకాల మీద చెయ్యి పెట్టి) శలవు! మీకూ నాకూ ఋణం తీరింది! (డ్రాయర్ లో నుంచి సిరింజి, ఒక సీసా, ఒక స్పిరిట్ ల్యాంప్ తీసి ల్యాంప్ వెలిగించి సిరింజి కాల్చబోయి) చచ్చేవాడికి స్టెరిలైజేషన్ కూడా యెందుకు? (సీసాలోనుంచి మందులాగి, శారద ఫొటో తీసుకుని చూస్తూ) చచ్చిపోవాలిసిందే?... (గబుక్కున ఆ ఫొటో అక్కడపెట్టి) ఛీ వెధవ దౌర్బల్యం! ......

(పొడుచుకుని మెల్లిగా కుర్చీమీద వాలి ఆయాసపడుతూ వుంటాడు)

తెర

౨౦

లేడీస్ హాస్టలు. సాయంత్రం శారద తల ఆరబెట్టుకుంటూ ముఖారిరాగముమీద యేదో పాడుతూ వుంటుంది. పాట అయిన తరవాత గడియారం వంకచూసి బయటకు చూసి...

శారద

ఆ బస్సు కూడా వెళ్ళిపోతోంది. మనూ రాలేదు! ఎందుకో యివ్వాళ నా మనస్సు వికలంగా వుంది. అనవసరంగా రేవతీ రోహిణీ దెబ్బలాడుకుంటూవుంటే కల్పించుకుని వాళ్ళతో దెబ్బలాడేను. ...

(ప్రక్కనుంచి యింకో పిల్ల హిందూ పట్టుకువచ్చి)

విద్యార్థిని

శారదా! శారదా! లుక్ ఎట్ దిస్! (చూపిస్తుంది.)

శారద

(చూసి) మనూ! ఆత్మహత్య! (మూర్ఛపోతుంది.)

(అందరు పిల్లలూ చుట్టూ చేరతారు)

తెర.

౨౧

శ్మశానం. సాయంత్రం. ఒక గోరీ. గోరీ తలవేపు ఒక గులాబీ మొక్క. చుట్టూ చిన్న మొక్కలతో దానికి ఆవరణ.

(శారద తెల్లని దుస్తులు ధరించి చేతిలో పూలదండతో ప్రవేశించి, గోరీవంక కాస్సేపుచూసి, పూలదండ వేసి చూస్తూ ప్రతిమలాగా నిలబడిపోతుంది.

వెనకనించి విశ్వాసరావు, నిర్మల, నారాయణమూర్తి ప్రవేశం. గోరీవంకచూసి పూలదండలు వేస్తారు. నిర్మల శారద వైపు నుంచుంటుంది. విశ్వాసరావు, నారాయణ మూర్తి అవతలపక్క నుంచుంటారు. నిర్మల శారద బుజం మీద చెయ్యివేసి కళ్ళ నీళ్ళు తుడుస్తూ ఉంది.)

విశ్వాసరావు

మనూ! మనూ! తమ్ముడూ! క్షమించు! అనుమాన పిశాచ వ్యామోహితుణ్ణై నిన్ను పోగొట్టుకున్న నన్ను క్షమించు!

నారాయణమూర్తి

ఊరుకోండి! ఇదంతా అనుల్లంఘ్యమయిన భగవదిచ్ఛ! అది తప్పదు! (విశ్వాసరావువంక చూసి) వ్యక్తి

సౌశీల్య మెరగక అహోహోబాధితులై ఉదారహృదయుల మనస్సు నొప్పించే భావిపురుషులకు, నీ పరితాప నరకం గుణపాఠం అవుతుంది! మనోహరరావు మహాయోగి. అతని ప్రియురాలు శారద దేవతా స్వరూపిణి! వాళ్ళు ఎక్కడ వున్నా దంపతులే! ... ...

తెర

సమాప్తి

126

ఉషా గ్రంథావళి

[illegible]లో రెండు నెలలకు ఒకటి చొప్పున అన్ని విషయాలకు సంబంధించిన పుస్తకాలు ప్రకటిస్తాము.

సాలు చందా ఆరు పుస్తకములకు

పోస్టేజీతో సహా రెండు రూపాయలు.

విడి పుస్తకం ఆరు అణాలు.

పోస్టేజి ప్రత్యేకం.



ఉషా గ్రంథావళి

తెలప్రోలు . కృష్ణాజిల్లా

[illegible]

౧

[illegible]

[illegible]

BCI [illegible] గ్రంథాలయము
[illegible]

TPLA701B176

13C

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక	
పుస్తకం సంఖ్య	TPL A 1011 13 176
పుస్తకం పేరు	[illegible]
తారీఖు	25-10-24
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	133
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CI, BCI
లేని పేజీలు	21,22
తయారు చేసినది	Aswini
పేజీలు విడదీసినది	Soumya
స్కాన్ చేసినది	Hima
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిసితి	good